ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 26-06-2026 పేజీలు : 16



## " జీరో బిల్లుల మాయాజాలం..! "

- పుస్తకాలలో ఒక లెక్క... నేలమీద మరో లెక్క..!
- కంటికి కనిపించే వ్యాపారం... రికార్డుల్లో కనిపించని లావాదేవీలు..?
- జీరో బిల్లుల వెనుక కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేత..?
- టేకులపల్లిలో జీఎస్టీ ఎగవేతకు జీరో బిల్లులే అస్త్రమా..?
- కొనుగోళ్లు కనిపిస్తున్నాయి... బిల్లులు కనిపించడం లేదు..!
- వ్యాపారం జోరుగా సాగుతున్నా.. ప్రభుత్వ ఖాతాల్లో మాత్రం లెక్కలు శూన్యమా..?

3 పేజీలో...

## జూలై 2న హైదరాబాద్‌లో ఉద్యమ కారుల "భూ పోరాటం"

4 పేజీలో...



# త్యాగనిరతి, సహనానికి ప్రతీక మొహారం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

త్యాగనిరతి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ముహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని సంస్మరణగా మొహరం జరుపుకుంటారని గుర్తుచేశారు. తరతరాలుగా తెలంగాణ గ్రామాల్లో హిందూ-ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని గుర్తు చేసుకున్నారు. ఈ సంస్మరణ తెలంగాణ ప్రాంతంలో గంగా జమునా తెహజీబ్ విధానానికి గొప్ప నిదర్శనమని చెప్పారు. మొహరం సందర్భంగా రాష్ట్రంలో హిందూ ముస్లింలు ఐక్యంగా... శాంతియుతంగా పీర్ల ఊరేగింపు నిర్వహించుకోవాలని సీఎం కోరారు. ఈ తెలంగాణ ప్రాశీతశీలో కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య సఖ్యతకు, ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్ ఉద్ఘాటించారు.



## మంగనూర్ వాసి దారుణ హత్య

10 పేజీలో...

## భూపాలపల్లి జిల్లాలో విత్తనాల షాపులపై కొరవడిన నిఘా

2 పేజీలో...

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



8 పేజీలో...

## మద్యం తాగించి హత్య చేసి...

### ఆండాలమ్మా కాలనీ సమీపంలోని గుట్ట వద్ద యువకుని హత్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అండలమ్మా కాలనీ సమీపంలో గల క్వారీ గుట్ట వద్ద యువకుడి హత్య తీవ్ర కలకలం రేపింది. స్థానిక పోలీసులు,మృతుడి భావ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కు చెందిన బానోతు లక్పతి అలియాస్ చిన్న (29)గత రెండు నెలలుగా అండలమ్మా కాలనిలో నివాసముంటున్న బత్తుల పద్మ ఇంటి వద్దే ఉంటున్నాడు. బత్తుల పద్మ మనమరాలును వెంబడి వెంకటేష్ అలియాస్ బన్ని వెంటపడుతూ వేదిస్తున్న తరుణంలో మృతుడు లక్పతి వెంకటేష్ ను మందలించాడు. దీంతో వెంకటేష్ మనసులో ఉంచుకొని గురువారం మధ్యాహ్నం సమయంలో మరో ఇద్దరు స్నేహితులతో కలిసి పథకం ప్రకారం ముగ్గురు లక్పతి కి మద్యం తాగించారు. ఇక్కడ తాగిన మత్తులో లక్పతి ని పక్కనే ఉన్న డంపింగ్ యర్డు సమీపంలో గల గుట్ట వద్దకు తీసుకెళ్లి పదునైన ఆయుధంతో గొంతు కోసి హత్య



చేశారు.మృతుడి బావ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ ప్రమోద్ రావు తెలిపారు.

# సిర్గాపూర్ ఎంపీడీఓగా ఆండాలమ్మ

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర జూన్ 25 సిర్గాపూర్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా జి. ఆండాలమ్మ గురువారం రోజునా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి



అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆండాలమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె పేర్కొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో

# విత్తనాల షాపులపై కొరవడిన నిఘా

### - నకిలీ విత్తనాలతో నిండా మునుగుతున్న రైతన్న

భూపాలపల్లి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర ) : ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతన్న ఆశగా పొలం దున్ని విత్తనం కోసం షాపుకు వెళ్తే అక్కడే మోసం మొదలవుతోంది. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా విత్తనాల షాపులపై వ్యవసాయ శాఖ నిఘా పూర్తిగా కరువైంది నాసిరకం విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. మండలాల్లోని పలు విత్తనాల షాపుల్లో ఎంఆర్పీ కంటే 100 నుండి 300 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారు. బిల్లు అడిగితే ఇవ్వడం లేదు, ఇచ్చినా తెల్ల కాగితంపై రాసిస్తున్నారు. దీంతో పంట నష్టపోతే నష్టపరిహారం కోసం కంపెనీని, డీలర్‌ను నిలదీసే అవకాశం రైతుకు లేకుండా పోతోంది. గతేడాది నకిలీ పత్తి విత్తనం వేసి ఎకరానికి 30 వేలకు పైగా నష్టపోయానని కాటారం మండల ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. "షాపులో బిల్లు అడిగితే స్టాక్ లేదన్నారు. తీరా విత్తనం మొలకెత్తలేదు. కంపెనీకి కంప్లైంట్ చేస్తే బిల్లు ఉంటేనే చూస్తామన్నారు. మా బాధ ఎవరికి చెప్పుకోవాలి?'' అని ప్రశ్నించాడు. మరికొన్ని షాపుల్లో గడువు తీరిన విత్తన ప్యాకెట్లపై కొత్త స్టిక్కర్లు వేసి అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టాక్ రిజిస్టర్లు, లైసెన్స్‌లు సక్రమంగా లేని షాపులు కూడా జిల్లాలో కోకొల్లలు. విత్తన చట్టం-1966 ప్రకారం ప్రతి బ్యాచ్‌కు సంబంధించిన టెస్ట్ రిపోర్టు డీలర్ వద్ద ఉండాలి. కానీ అడిగితే చాలా మంది డీలర్లు చూపించడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు సీజన్‌లో ఒకటి రెండుసార్లు తనిఖీల పేరుతో హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ తనిఖీలు, ఆకస్మిక దాడులు ఎక్కడా కనిపించడం



లేదు. దీంతో డీలర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విత్తన కంపెనీల నుండి భారీగా కమీషన్లు తీసుకుని అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు" అని రైతు సంఘం నాయకుడు ఒకరు ఆరోపించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంటనే స్పందించి జిల్లాలోని ప్రతి విత్తనాల షాపుపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లైసెన్స్ లేని షాపులను సీజ్ చేయాలని, ఎంఆర్పీ కంటే ఎక్కువకు అమ్మేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. నకిలీ విత్తనాలతో రైతు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోకముందే ప్రభుత్వం మేల్కోవాలని వేడుకుంటున్నారు.

# కష్టతరమవుతున్న స్వర్ణకారుల బతుకు బండి...



**- స్వర్ణకార పని లేక స్వర్ణకారుల జీవితాలలో నీలి నీడలు..**
**- బంగారం మెరుస్తుంది.. కానీ వారి జీవితాలు చీకటిలో మగ్గుతున్నాయి..**
**- వృత్తి పని లేక విలవిలలా డుతున్న స్వర్ణకారులు..**
**- ఆర్థిక ఇబ్బందులతో ఆకలి కేకలు చావు కేకలు**
**- అప్పుల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలు వైపు అడుగులు..**
**- కార్పొరేట్ సంస్థలతో స్వర్ణకారుల పరిస్థితి అధ్వానం**
**- స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుతో జీవితాలలో వెలుగు..**
**- పభుత్వాలు స్పందించి ఆర్థిక సాయం చేయాలి**

నకిరేకల్ జూన్ 25(విజన్ ఆంధ్ర ): నల్లగొండ జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో శతాబ్దాల చరిత్ర కలిగిన స్వర్ణకారుల వృత్తి ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. స్వర్ణకారుల జీవితాల పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. గత చరిత్ర ఒక్కసారి చూస్తే బంగారు నగలు తయారీలో తమ కళాత్మక నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందిన స్వర్ణకారులు ఇప్పుడు పని లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి జీవన పోరాటం సాగిస్తున్నాయి. ఆ పోరాటంలో ఎంతోమంది అసువులు బాసారు. రోజురోజుకు పెరుగుతున్న అప్పులు తగ్గుతున్న ఆదాయం, కుటుంబ భారం భరించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తుంది.

ఆధునిక మార్కెట్ ప్రభావంతో సాంప్రదాయ వృత్తిపై ప్రభావం... ఒకప్పుడు వివాహాలు పండుగలు పబ్బాలు శుభ కార్యాల సమయంలో స్వర్ణకారుల ఇళ్ల వద్ద రద్దీ కనిపించేది. చేతితో తయారు చేసిన నగలకు మంచి డిమాండ్ ఉండేది కానీ కాలక్రమేన భారీ బంగారు షో రూములు యంత్రాలతో తయారవుతున్న నగలు మార్కెట్ను పూర్తిగా ఆక్రమించేశాయి. తక్కువ సమయంలో భారీ స్థాయిలో నగల తయారీ జరుగుతుండడంతో సాంప్రదాయ కళాకారులకు పని తగ్గిపోయింది. చేతి వృత్తిలో నైపుణ్యం ఉన్నప్పటికీ మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం ఆధునిక డిజైన్లపై శిక్షణ లేకపోవడం కూడా ఈ వర్గాన్ని వెనక్కి నెట్టింది. ఫలితంగా చిన్నచిన్న బంగారు పని వాళ్ళు ఉపాధి కోల్పోయి నిరాశలో మగ్గుతున్నారు.

స్వర్ణకారులకు పని లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి... మన రాష్ట్రంలో అనేక స్వర్ణకారుల కుటుంబాలు పూర్తిగా వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్నాయి. గతంలో 100 గ్రాముల బంగారం పనిచేసినవారు ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ఒకటి రెండు రోజుల్లో దొరుకుతుంది పని దొరకడం కూడా కష్టంగా మారింది స్వర్ణకరులు వాపోతున్నారు. రోజువారి ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొంది ఇంటి అద్దెలు పిల్లల చదువులు వైద్య ఖర్చులు కరెంటు బిల్లులు గ్యాస్ బిల్లులు టీవీ బిల్లులు వంటి అవసరాలు తీర్చడానికి ప్రైవేట్ అప్పులు చేయాల్సి వస్తుందని బాధితులు చెబుతున్నారు. అధిక వడ్డీలతో తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నామని వాపోతున్నారు.

ఆత్మహత్యలతో కలవర పాటుకు గురవుతున్న స్వర్ణకార కుటుంబాలు... స్వర్ణకారుల జీవితాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడిన ఘటన వెలుగులోకి వస్తున్నాయి. పని లేకపోవడం వల్లే మా కుటుంబ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారని బాధితులు కన్నీరు అవుతున్నాయి. కొన్ని కుటుంబాల్లో ఇంటి పెద్దలు కోల్పోవడంతో భార్యాభర్తలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు ఆత్మహత్యల వెనుక ఉన్న అసలు కారణాలు గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని స్వర్ణకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రధానంగా యువత వృత్తికి దూరం... స్వర్ణకార కుటుంబాల్లో పెరుగుతున్న ఆర్థిక కష్టాలను చూసి యువత ఈ వృత్తిపై ఆసక్తి కోల్పోతుంది. రోజంతా కష్టపడ్డ సరైన ఆదాయం రావడంలేదని భావనతో ఇతర ఉద్యోగాలపై మొగ్గు చూపుతున్నారు. దీంతో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ స్వర్ణకార వృత్తి అంతరించిపోయే ప్రమాదం పొంచి ఉంది. స్వర్ణకారుల ప్రధానమైనటువంటి డిమాండ్లు... స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

-వడ్డీ లేని రుణాలు మంజూరు
-కుటుంబాలకు నెలవారి ఆర్థిక సాయం
-ఆధునిక నగల తయారీ పై శిక్షణ
- స్వయం ఉపాధి పథకాల్లో ప్రాధాన్యత
-ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక సాయం
- చిన్న వృత్తి కళాకారులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం
- స్వర్ణకార వృత్తిని ప్రోత్సహించేలా ప్రభుత్వ చేయూత అందించాలి.

" కళని కాపాడాలి కళాకారుడుని నిలబెట్టాలి"

" బంగారానికి వెలకట్టె సమాజం.. స్వర్ణకార చేతుల కష్టాన్ని గుర్తించలేవా?"

స్వర్ణకారుల వృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాదు అది భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ సాంప్రదాయ కళల్లో చేతివృత్తులు ప్రత్యేకమైన ఓరవడి సృష్టిస్తే చేతి వృత్తులోని నైపుణ్యం కళాత్మకతను కాపాడాలంటే ప్రభుత్వాలు సమాజం స్పందించి ముందుకు వచ్చి ఆదరించాలి. ఆ వర్గాన్ని ఆదుకోకపోతే భవిష్యత్తులో ఈ కళ కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉంటుందని స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారం అందించడంతో కొన్ని కుటుంబాల జీవితాలలో వెలుగులు వస్తాయని ఆశిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పట్టణ కార్పొరేట్ జువెలరీ షాపుల వలన గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్న స్వర్ణకారుల వృత్తి లేక రోడ్డున పడ్డారు. ప్రభుత్వాలు మారిన స్వర్ణకారుల జీవితాలు మాత్రం మార్పు రాలేదని ఆర్థిక ఇబ్బందులతో తీవ్రమైన పరిస్థితిని స్వర్ణకారులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల జీవితాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వర్ణకార సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామస్తుల ఏకంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



గాదిగూడ,జూన్ 25(విజన్ ఆంధ్ర):గ్రామంలో ఎవరైనా అకాల మరణం చెందితే,ఆ కుటుంబానికి అండగా నిలవడానికి గ్రామస్తులంతా ఏకమై ఆర్థిక సాయం అందించడం గొప్ప మానవతా దృక్పథం.ఇలాంటి సందర్భాలల్లో గాదిగూడ మండలంలోని లోకారి (కె) గ్రామస్తులు కలిసి ఎన్నో నిరుపేద కుంటుంబాలల్లో అకాల మరణం చెందిన వారికి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన మెస్రం గోదిరావ్ సతీమణి మెస్రం రత్నమాల గురువారం ఉదయం 7 గంటలకు హతహాట్టు గుండెపోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు విరాళాల సేకరణ (చందాలు):గ్రామ యువత,పెద్దలందరు కలిసి ఇంటింటికీ తిరిగి మొత్తాన్ని బాధిత కుటుంబానికి 12,900 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో మెస్రం భీంరావ్ పటేల్,మెస్రం జగ్గేరావ్ దేవారి,మండాడి దౌలత్ రావ్ కారోబారి, తొడం సోము మహాజన్,కొడప కాశీరం, పర్చకి కాశీరం,ఆత్రం చందు ఉప సర్పంచ్,కొమరం భీం యూత్ అధ్యక్షులు వేడ్మా జ్యోతిరం,తొడసం పాండురంగ్,కోవ కౌసల్య బాయి,సోయం జారుబాయి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీఓ రోడ్డు ప్రమాదంలో మరణించిన వెంకన్న మృతి పై విచారిస్తున్న రాష్ట్ర జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ చంద్రశేఖర్



భూపాలపల్లి జిల్లా జూన్ 25(విజన్ ఆంధ్ర ) ఈ నెల 22 వ తేదీ ఉదయం భూపాల పల్లి ఆర్టిఓ ఆఫీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ ను విచారణ అధికారి గా నియమించింది.

ఈ విచారణ లో భాగంగా బుధవారం విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ భూపాలపల్లికి విచ్చేసి సమగ్ర విచారణ చేపట్టారు.

ఈ విచారణలో భాగంగా మొదట ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు.

సంఘటనకు సబంధించి పోలీసులు చేపట్టిన ప్రాథమిక దర్యాప్తు వివరాలను స్టేషన్ సి ఐ కరుణాకర్ రావు, ఎస్ ఐ అశోక్ లను అడిగి తెలుసుకున్నారు.

తర్వాత లారీ డ్రైవర్ ను, లారీ ఓనర్ మరియు హార్వెస్టర్ డ్రైవర్ ను విచారించారు.

తర్వాత జెన్ కో అధికారులతో సమావేశమయ్యి ఆ రోజు లారీలో ఉన్న బొగ్గు వివరాలు తెలుసుకున్నారు.

తర్వాత సంఘటనా స్థలానికి చేరుకుని నలుగురు ప్రత్యక్ష సాక్షులను విచారించారు.

సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి సంఘటన జరిగిన పరిస్థితులను విశ్లేషించారు.

సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు.

తర్వాత బొగ్గు లోడింగ్ పాయింట్ అయిన తాడిచర్ల కు వెళ్లి అక్కడ ఓపెన్ కాస్ట్ ప్రతినిధులతో సమావేశమయ్యి ఆరోజు ఆ లారీ లోడ్ రికార్డులను పరిశీలించారు.

విచారణ అధికారి చంద్ర శేఖర్ గౌడ్ వెంట మోటారు వాహన తనిఖీ అధికారులు జంగ్లీ శ్రీనివాస్, శివపల్లి శ్రీనివాస్, బారగాడి శ్రీనివాస్, ఘన్ పూర్ సి ఐ కరుణాకర్ రావ్ ఎస్ ఐ అశోక్ , భూపాలపల్లి ఏ ఎం వి ఐ లు ఫాహిమా సుల్తానా, సుందర్ లాల్, శ్రీనివాస్ ఉన్నారు.

ఒకటి రెండు రోజుల్లో సంఘటన కు సంబంధించిన ప్రాథమిక నివేదిక వివరాలను రవాణా కమిషనర్ కు అందజేయనున్నారు.

# అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



కుల్కచర్ల, జూన్, 25 (విజన్ ఆంధ్ర): అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఎల్ఓలు సంతోష్ కుమార్, గిరి, అశోక్ తెలిపారు. కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో సర్పంచి చంద్రభూపాల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి జూలై 24 వ తేది వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నూతన ఓటరు నమోదుకు, సవరణకు, తొలగింపునకు అవకాశం కల్పించినట్లు వివరించారు. బీఎల్ఓలు ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు సంబంధిత ధృవీకరణ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# " జీరో బిల్లుల మాయాజాలం..! "

- పుస్తకాలలో ఒక లెక్క... నేలమీద మరో లెక్క..!
- కంటికి కనిపించే వ్యాపారం... రికార్డుల్లో కనిపించని లావాదేవీలు..?
- జీరో బిల్లుల వెనుక కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేత..?
- టేకులపల్లిలో జీఎస్టీ ఎగవేతకు జీరో బిల్లులే అస్త్రమా..?
- కొనుగోళ్లు కనిపిస్తున్నాయి... బిల్లులు కనిపించడం లేదు..!
- వ్యాపారం జోరుగా సాగుతున్నా.. ప్రభుత్వ ఖాతాల్లో మాత్రం లెక్కలు శూన్యమా..?

టేకులపల్లి జూన్ 25 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో కొందరు వ్యాపార సంస్థల లావాదేవీలపై అనుమానాల మేఘాలు కమ్ముకుంటున్నాయి. రోజూ లక్షల్లో వ్యాపారం జరుగుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఆ లావాదేవీలకు సంబంధించిన బిల్లులు, పన్ను చెల్లింపులు, అధికారిక రికార్డులు మాత్రం సరిపోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా ఎరువులు, నిర్మాణ సామగ్రి, హార్డ్వేర్, కిరాణా, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాల్లో బిల్లుల జారీ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వ్యాపార సంస్థల వద్దకు సరుకులు నిరంతరం చేరుతుండగా, వాటి విక్రయాలకు సంబంధించిన జీఎస్టీ బిల్లులు వినియోగదారులకు ఎంతవరకు అందుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు వ్యాపారులు నగదు లావాదేవీలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ పర్యవేక్షణకు దూరంగా వ్యాపారం కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.వ్యాపారులు పెద్ద మొత్తంలో సరుకులను కొనుగోలు చేసి విక్రయిస్తున్నప్పటికీ, అధికారిక రికార్డుల్లో మాత్రం తక్కువ వ్యాపారం జరిగినట్లు చూపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాల్సిన జీఎస్టీ భారీగా ఎగవేయబడుతోందని సమాచారం. వ్యాపార సంస్థలకు భారీగా సరుకులు చేరుతున్నా, వాటి అమ్మకాలకు సంబంధించిన పూర్తి స్థాయి బిల్లులు వినియోగదారులకు ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి. చాలాచోట్ల నగదు లావాదేవీలకే ప్రాధాన్యం ఇస్తూ, అధికారిక రికార్డుల్లో నమోదు కాని వ్యాపారం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన జీఎస్టీ ఆదాయం గణనీయంగా తగ్గిపోతోందని పన్ను నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఎరువులు, నిర్మాణ సామగ్రి, కిరాణా, హార్డ్వేర్ తదితర రంగాల్లో జీరో బిల్లుల వ్యవహారం ఎక్కువగా ఉందనే ప్రచారం సాగుతోంది. కొందరు వ్యాపారులు వినియోగదారులకు బిల్లులు ఇవ్వకుండా తక్కువ ధరలకు సరుకులు విక్రయించడం ద్వారా మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్నారని చెబుతున్నారు.దీంతో నిబంధనల ప్రకారం పన్నులు చెల్లిస్తూ వ్యాపారం చేస్తున్న నిజాయితీ వ్యాపారులు నష్టపోతున్నారని వ్యాపార వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వాలు పన్నుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండగా, మరోవైపు కొందరు పన్ను ఎగవేతకు పాల్పడటం ప్రజా ధనానికి నష్టం కలిగిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

టేకులపల్లి మండలంలో వ్యాపార సంస్థల కొనుగోలు-అమ్మకాల లెక్కలు, జీఎస్టీ రిటర్నులు, ఈ-వే బిల్లులు, స్టాక్ రిజిస్టర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత శాఖలు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?

మండలంలో వందలాది వ్యాపార సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ జీఎస్టీ వాణిజ్య పన్నుల శాఖల తనిఖీలు ఆశించిన స్థాయిలో జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. రెగ్యులర్ ఆడిట్లు, ఆకస్మిక తనిఖీలు లేకపోవడంతో కొందరు వ్యాపారులు చట్టాలను ధిక్కరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సమగ్ర విచారణకు డిమాండ్..?

టేకులపల్లి మండలంలోని అనుమానాస్పద వ్యాపార సంస్థలపై రాష్ట్ర జీఎస్టీ శాఖ ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టి, గత ఐదేళ్ల లావాదేవీలు, కొను గోలు-అమ్మకాల రికార్డులు, బ్యాంక్ ఖాతాలు, జీఎస్టీ రిటర్న్లను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. పన్ను ఎగవేత నిర్ధారణ అయితే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### తనిఖీలు జరిగితేనే అసలు లెక్క బయటపడే అవకాశం..!

జీఎస్టీ శాఖ, వాణిజ్య పన్నుల శాఖలు ప్రత్యేక దృష్టి సారించి సరుకు కొనుగోళ్లు, విక్రయాలు, స్టాక్ రిజిస్టర్లు, ఈ-వే బిల్లులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# జూలై 2న హైదరాబాద్‌లో ఉద్యమకారుల భూ పోరాటం

**జూలై 2న హైదరాబాద్‌లో ఉద్యమకారుల భూ పోరాటం**

**- తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్‌లో భారీ బహిరంగ సభ**

**- ఉద్యమకారులకు 250 గజాల భూమి, నెలకు రూ. 25 వేల పెన్షన్ ఇవ్వాలి**

**- అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి ఆర్థిక సాయం ప్రకటించాలి**

**- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి**



గజ్వేల్, 25 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ పిలుపు మేరకు జూలై 2వ తేదీన హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించబోయే "ఉద్యమకారుల భూ పోరాట" బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ భవాని వేముల, శివశంకర్ ప్రజాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పుష్కర కాలం అవుతున్నా, గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ ఉద్యమకారులను మోసపూరిత హామీలతో మభ్యపెడుతూనే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తిన ఎగిసిన కెరటంలా నిలిచిన కవితమ్మకు ఉద్యమకారుల గోస, బాధలు పూర్తిగా తెలుసన్నారు. అందుకే తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటించిన రోజునే.. మొదటి అంశంగా ఉద్యమకారులకు న్యాయం చేస్తామని అక్క గర్వంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఆ మొదటి ధ్యేయ సాధన కోసమే ఈ రోజు భూ పోరాటానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల భూమి దక్కి తీరాలని, సీనియర్ సిటిజన్లయిన ఉద్యమకారులకు నెలకు రూ. 25,000 పెన్షన్ అందించాలని, అమరవీరుల కుటుంబాలకు రూ. 1 కోటి ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో గద్దెనెక్కిందని, కనీసం తెలంగాణ ఉద్యమకారులకు ఐడీ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని వారు విమర్శించారు. 'కేకే కమిటీ' పేరుతో కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మోసం చేస్తున్నారని, అందుకే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి, కవిత, ఎడ్ల నర్సింలు మాజీ ఎంపీటీసీ, నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, చందు, ప్రసాద్, నర్సింలు, నరేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బనావత్ పత్తికి

## రూ.1.50 లక్షల ఎల్ఓ.సి. అందజేత



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి ) జూన్ 25: భీంగల్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన బనావత్ పత్తి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో, వైద్య ఖర్చుల కోసం రూ.1,50,000 (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. ఈ మేరకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎల్కాఓ. సి కాపీని రోగి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ చికిత్స మంజూరు చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే కు బనావత్ పత్తి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం పట్ల హర్షం

**కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి : టీఎస్ యూటీఎఫ్**



బోనకల్, జూన్ 24 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం పట్ల టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. బోనకల్ కేజీబీవీలో శుక్రవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గతంలో ఇచ్చిన హామీ మేరకు సమ్మె కాలపు వేతనాలను చెల్లించాలని, బేసిక్ పే అమలు చేయాలని, ఆప్షనల్ హాలిడే సౌకర్యాలు కల్పించాలని, కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల నాయకులు భూక్యా రమేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేవీ ఉద్యోగికి ఘన సన్మానం

ముధోల్:25జూన్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ లోని ముక్తా దేవి గల్లీకి చెందిన కారగిరి సాయి కుమార్ ఇటీవల నేవీ లో ఉద్యోగాన్ని సాధించాడు. గురువారం గ్రామ పెద్దలు, యువకులు సాయికుమార్ ను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. యువకుడు సాయికుమార్ భారత నౌకాదళంలో ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. యువత సాయి కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కష్టపడి, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూక సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేష్, వీడీసీ అధ్యక్షులు పెద్దోళ్ల విఠల్, ఉపాధ్యక్షులు నాగేష్ క్యాషియర్ వెంకటేష్, సహాయ కార్యదర్శి దశరథ్, సభ్యులు పోతన్న, మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, ఉత్సవ కమిటీ క్యాషియర్ రోళ్ళ బాలాజీ, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, అడ్వకేట్ సోమేశ్ పటేల్, మున్నూరు కాపు సంఘ సభ్యులు లవన్, ప్రకాష్, గోసుల రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు



## ఉన్నత అధికారుల ఆదేశాలతో సారపాకలో వాహన తనిఖీలు చేపట్టిన మేడ ప్రసాద్, ఎస్ఐ నాగ బిక్ష

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 25 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలతో, బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ ఇసనపల్లి నాగభిక్షం, పెండింగ్ చలానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మేడ ప్రసాద్, మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు కట్టాలని అదేవిధంగా మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవ్వరని, ఆలోచించి వాహనాలు నడపాలని, యువత, వాహనాలు అతివేగంగా డ్రైవింగ్ చేయవద్దు అని కంపల్సరీ హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మీ ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని యువతకు సందేశం ఇచ్చారు.

అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు ఎస్ఐ మెడ ప్రసాద్.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు అదనపు ఎస్ఐ ఇసనపల్లి నాగభిక్షం, కానిస్టేబుల్ మంగీలాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, 25 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి హాజరయ్యారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ కుమారుడు, జగదేవపూర్ రాగులరాజు కుమార్తెల వివాహ వేడుకకు విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ శుభకార్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ కు ఆత్మీయ సన్మానం...



బోధన్, జూన్25 (విజన్ ఆంధ్ర) : బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పోరేషన్ సభ్యులు గడుగు గంగాధర్ గురువారం తన నివాసంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఏఎంసీ చైర్మన్ గా రైతులకు ఉత్తమ సేవలు అందించి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని గడుగు గంగాధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, డిస్కో సాయిలు తదితరులు ఉన్నారు.

## మహిళల సాధికారతకు 'ఇందిరా మహిళా శక్తి' చేయూత

**-దుండిగల్‌లో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం**
**-జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ**
**-మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి**
**-డ్వాక్రా సభ్యుల వివరాల నమోదుకు ప్రత్యేక యాప్**
**-సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం**
**-మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం**



దుండిగల్, జూన్ 25 (విజన్ ఆంధ్ర): మహిళల ఆర్థికాభివృద్ధి, సామాజిక సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహిళల ఉన్నతి -- తెలంగాణ ప్రగతి' కార్యక్రమంలో భాగంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ కార్యక్రమం దుండిగల్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక డ్వాక్రా మహిళా భవనంలో జరిగిన కార్యక్రమానికి జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళా పొదుపు సంఘాల సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత స్వావలంబన సాధించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చీరల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు మహిళా పొదుపు సంఘాల సభ్యుల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద పంపిణీ చేస్తున్న చీరలు మహిళల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తాయని, మహిళా సంఘాల బలోపేతానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని జోనల్ కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్, ఏఎంసీ లక్ష్మయ్య, మహిళా రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



లక్షట్టిపేట జూన్, 25 (విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీలోని మొదేల గ్రామానికి చెందిన భాకం రాజన్న అనే 57 సంవత్సరాల వ్యక్తి మద్యానికి బానిసై పూరుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని . ఎస్సై గోపతి సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు గత కొద్ది రోజులుగా అతిగా మద్యానికి అలవాటు పడ్డాడు. తన భార్య పిల్లలు వయసు మీద పడుతుంది మద్యం అలవాటు మానుకో అని ఎన్నిసార్లు చెప్పినా మానలేదు. బుధవారం రాత్రి అతిగా మద్యం తాగి ఇంటికి రాగా ఇంట్లో వాళ్ళు ఇంక నువ్వు మద్యం మానవు నువ్వు మారవు అని మందలించగా ఇంటి బయట రేకుల షెడ్డులో పడుకొని తీవ్ర మనస్తాపం చెంది పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఉదయం వాంతులు చేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు లక్సెట్టిపేట ప్రభుత్వ తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. మృతుని భార్య భాకం లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ...

బోధన్, జూన్ 25(విజన్ ఆంధ్ర) : ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా గురువారం నుండి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డులలో బిఎల్ఓ లు చేపడుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను బోధన్ తహసీల్దార్ విఠల్ తో ఆర్డీఓ విజయకుమారి పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి కుటుంబాలకు సంబందించిన వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..!

**- సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న..**

మరిపెడ , విజన్ ఆంధ్ర : కార్మిక హక్కుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యం కావాలని సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులతో ఆయన మాట్లాడారు సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి దుండి వీరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొంతకాలంగా భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని ఆరోపించారు. వారికి హెల్పర్ బోర్డు స్కీములు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని కొనసాగించవద్దని డిమాండ్ చేశారు. సిఎస్ సి హెల్త్ టెస్టులు రద్దు చేయాలని వాటి పేరుతో కార్పొరేట్ కంపెనీలు కార్మిక విధులను స్వాహా చేసే ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. కార్మికులు సహజ మరణంగా చనిపోతే వారికి ఐదు లక్షల రూపాయలు బీమా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ క్లైమ్ లాకు తక్షణమే విధులు విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన నిలదీశారు. కార్మికులకు రావలసిన హక్కులను కాలరాస్తూ వారి నిధులను వారికి రానివ్వకుండా పెండింగ్ లో పెట్టిన దానిని నిరసిస్తూ ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొండ ఉప్పలయ్య,బానోతు మల్సూర్,ఆనపర్తి ఉపేందర్, కార్మికులు తదితరులు ఉన్నారు.

## సపత్ మతిని అడుపెటుకొని మతి పొనపై అనవసర ఆరోపణలు మానుకోవాలి

హుసాబాద్ విజన్ ఆధ జూన్ 25 : సిదిపేట జిలా హుసాబాద్ మడల పోతార (ఎస్) గామలో మడల కాగెస్ పారీ ఆధరలో గురువార విలేకరుల సమావేశ నిరహిచారు. ఈ సదరగా మాటాడుతూ మహమదాపూర్ మాజీ సరచ్ పిటల సపత్ మతి నేపథలో కొదరు రాజకీయ నాయకులు రాష పభుత, రాష మతి పొన పభాకర్‌పై చేసున ఆరోపణలు, అనుచిత వాఖలు బాధాకరమని మడల కాగెస్ పారీ అధక్షుడు వెన రాజు అనారు. మాజీ సరచ్ పిటల సపత్ మతి దురదషకర సఘటన అని, ఆయన కుటుబానికి కాగెస్ పారీ తరపున పగాఢ సానుభూతి తెలియజేసునామని, అయితే ఈ విషాద ఘటనను కొదరు రాజకీయ పయోజనాల కోస ఉపయోగిచుకోవడ సరైది కాదనారు. హుసాబాద్ నియోజకవర అభివదికి మతి పొన పభాకర్ నిరతర కషి చేసునారని, అలాటి నాయకుడిపై ఆధారాలు లేకుడా ఆరోపణలు చేయడ బాధతారాహితమని విమరిచారు. మాజీ మడల కాగెస్ పారీ అధక్షుడు బక చదు మాటాడుతూ గత పదేళ బీఆర్ఎస్ పభుత హయాలో గామ పచాయతీలో అభివది పనులు చేపటిచినపటికీ సరచులకు రావాలిన బిలులను సకాలలో చెలిచలేదని ఆరోపిచారు. అపటి పభుత నిరక్ష వలే రాషవాపగా అనేక మది సరచులు ఆరిక ఇబదులు ఎదురొనారని అనారు. ఆ సమసలను పరిషరిచేదుకు పసుత కాగెస్ పభుత కషి చేసోదని తెలిపారు. మాజీ సరచులకు రావాలిన పెడిగ్ బిలుల చెలిపుపై మతి పొన పభాకర్ ఇపటికే జిలా అధికారులతో సమీక్ష నిరహిచి, అరులైన వారికి నిబధనల పకార బిలులు చెలిచేలా చరలు తీసుకోవాలని ఆదేశిచారని చెపారు. పిటల సపత్ మతి విషయ తెలిసిన వెటనే సబధిత అధికారులతో మాటాడి ఆయనకు సబధిచిన బిలులు, అలాగే ఇతర మాజీ సరచుల పెడిగ్ బిలుల అశాని పరిశీలిచాలని మతి సూచిచారని వెలడిచారు. అయితే కొదరు నాయకులు సపత్ శవయాతను రాజకీయ వేదికగా మారుకొని మతి పొన పభాకర్‌పై వకిగత విమరలు చేయడ, బురద జలే పయతాలు చేయడ అతత దురదషకరమని అనారు. ఈ సమావేశలో పారీ నాయకులు పోతుగటి బాలయ రికల రాజిరెడి వేలుల సపత్ మీరాపూర్ సరచ్ భూక రమేష్ నాయక్ సఘ శీధర్ గాలిపలి శీనివాస్ బెజకి బాబు మామిడి తిరుపతి గాజుల చదయ పపర సపత్ కాట శీనివాస్ లావుడియా తిరుపతి నాయక్ కొడముజ మహేదర్ తాళపలి రణధీర్ గౌడ్, కారకరలు, గామ పతినిధులు తదితరులు పాలొనారు.



# పాపి రెడ్డి కూడా గ్రామంలో రూ 10 లక్షల లతో సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



కేశంపేట, విజన్ ఆంధ్ర 26 : మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. గురువారం గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య తో కలిసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి అబ్బి సుందరయ్య మాజీ సర్పంచ్ శివయ్య వార్డు సభ్యులు బాలకృష్ణ రవి సురేష్ నందు రామకృష్ణ శ్రీను మరియు తాంద్ర శ్రావణ్ రెడ్డి కృష్ణారెడ్డి శంకర్ సత్యం యాదయ్య రఘు బాలరాజ్ నర్సింలు రామచంద్రయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవకాశం.. సిరిపురం మార్కండేయ ఆలయ భూముల కౌలు హక్కుల వేలం

మర్పల్లి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో ఉన్న శ్రీ సంగమేశ్వర (మార్కండేయ) స్వామి ఆలయానికి చెందిన వ్యవసాయ భూముల కౌలు హక్కుల బహిరంగ వేలం పాటను జూలై 1న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శాంత్ కుమార్ తెలిపారు. ఆలయానికి చెందిన సర్వే నెం. 280లో 2 ఎకరాలు 14 గుంటలు, సర్వే నెం. 335లో 9 ఎకరాలు 18 గుంటలు, సర్వే నెం. 336లో 5 ఎకరాలు 37 గుంటలు కలిపి మొత్తం 17 ఎకరాలు 29 గుంటల భూమిని 2026-27 సంవత్సరానికి కౌలుకు ఇవ్వనున్నారు. ఈ కౌలు హక్కు కాలపరిమితి 2026 జూలై 1 నుంచి 2027 జూన్ 30 వరకు ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది. జూలై 1వ తేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించబడుతుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే రైతులు, వ్యవసాయదారులు ముందుగా రూ.5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలం పాటలో భూమి దక్కని వారికి డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు, వ్యవసాయదారులు అధిక సంఖ్యలో హాజరై కౌలు హక్కుల వేలం పాటలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కార్యనిర్వహణాధికారి శాంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# బోధన్ లో యాంటీ డ్రగ్ అవగాహన...

బోధన్, జూన్25 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ పోలీసులు గురువారం యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయోల పాఠశాల విద్యార్థులు, లీగల్ సెల్ పద్మాసింగ్, పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# "చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించాలి"

## - ఏసీపీ కిరణ్ కుమార్



మందమర్రి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : విద్యార్థిని, విద్యార్థులు చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. గురువారం మందమర్రి లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో

మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించి 'మాదకద్రవ్యాలకు నో చెపుదాం – జీవితానికి ఎస్ చెపుదాం' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. వాటి ద్వారా మానవ శరీర భాగాలపై పడే దుష్ప్రభావాలను వివరించేలా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్ష రమేష్,ఎస్సై నరేష్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# 'హలో ఉపసర్పంచ్ - చలో హైదరాబాద్' నినాదంతో ఏకమైన ఉపసర్పంచ్‌లు

**- ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ తొలగింపు ప్రచారాలను ఖండిస్తూ హైదరాబాద్‌కు భారీగా తరలిన ఉపసర్పంచ్‌లు**

**- నంగునూరు మండలం**

జూన్ 25 విజన్ ఆంధ్ర : ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగిస్తున్నారనే వార్తలు వెలువడడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచ్‌లలో ఆందోళన నెలకొంది. ఉపసర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా జరుగుతున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ, ప్రభుత్వం మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెంటనే స్పందించి ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను యథావిధిగా కొనసాగిస్తున్నామని స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వేదికగా రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపసర్పంచ్‌లు ఏకమై తమ ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సమావేశమయ్యారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్ నాయకత్వంలో నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" అనే నినాదంతో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఉపసర్పంచ్‌ల హక్కులు, గౌరవం మరియు స్థానిక పాలనలో వారి



పాత్రను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉపసర్పంచ్‌ల అధికారాలపై ఎలాంటి అపోహలు లేకుండా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచ్‌లకు తగిన గౌరవం కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచ్ వ్యవస్థ గ్రామ పంచాయతీల పరిపాలనలో కీలకమైన భాగమని, చెక్ పవర్ వంటి పరిపాలనా అధికారాలు వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. అధికారాల తగ్గింపు లేదా వాటిపై వస్తున్న తప్పుడు ప్రచారాలు గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపసర్పంచ్‌లలో నెలకొన్న సందిగ్ధతను తొలగించాలని, వారి గౌరవం మరియు అధికారాలను పరిరక్షించాలని కోరారు.

# సైబర్ మోసాలు నివారణ చర్యలపై టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 25 :టెలికాం వినియోగదారులకు వారి హక్కులు, అలాగే సైబర్ మోసాలు మరియు నివారణ చర్యల గురించి అవగాహన కల్పించేందుకు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా గురువారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో టెలికాం వినియోగదారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా స్వయంశక్తి బృందాలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం వైద్య సహాయకులు, టెలికాం వినియోగదారులు, టెలికాం సేవా ప్రదాతల ప్రతినిధులు, వినియోగదారుల ఫోరమ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్, ట్రాయ్, కన్సల్టెంట్ ఎ. కిష్టయ్య కార్యక్రమ నిర్వహణ లక్ష్యాన్ని వివరించారు. హైదరాబాద్, ట్రాయ్ ఆర్ఓ జాయింట్ అడ్వైజర్ ఐటీఎస్ కె.వి. సురేష్ బాబు కీలకోపన్యాసం చేశారు. టెలికాం రంగ వృద్ధి, ఈ రంగం యొక్క క్రమబద్ధమైన అభివృద్ధిలో ట్రాయ్ పాత్ర, అదే సమయంలో వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం గురించి వివరించారు. ప్రాంతీయ కార్యాలయం యొక్క పాత్రలు మరియు



విధులు, టెలికాం మరియు బ్రాడ్‌కాస్టింగ్ వినియోగదారుల రక్షణ కోసం తీసుకున్న చర్యలను కూడా వివరించారు. అవాంఛిత సమాచార నియంత్రణ, టెలికాం ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, సేవా నాణ్యత నిర్వహణ, మొబైల్ నంబర్ పోర్టబిలిటీ, ఈఎంఎఫ్ రేడియేషన్, టవర్ సంబంధిత మోసాలు, ప్రసార మరియు కేబుల్ సేవలు, ఛానల్ ఎంపిక కోసం ఉపయోగించే యాప్‌లు మొదలైన అంశాలపై ట్రాయ్ తీసుకున్న చర్యల గురించి ఆయన తన ప్రజెంటేషన్‌లో వివరంగా వివరించారు. టెలికాం సేవల నాణ్యత, వేగం, పనితీరును అంచనా వేయడానికి మరియు స్పామ్ కాల్‌లను నివారించడానికి సహాయపడే ట్రాయ్ యాప్‌లను వినియోగించుకోవాలని వినియోగదారులకు సూచించారు. వి. రామ్మూర్తి, ఆర్డీవో మొబైల్ ఫోన్లు మరియు వాటి ద్వారా అందుతున్న సేవల ప్రాముఖ్యతను బలంగా ప్రస్తావించారు. హుస్నాబాద్ వంటి గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రశంసలు వ్యక్తం చేశారు.

ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజల్లో మరింత అవగాహన అవసరమని నొక్కి చెప్పారు. పాతకాలంతో పోలిస్తే నేరాల దర్యాప్తులో సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ మల్లికార్జున్ గౌడ్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న ప్రతినిధులు, మహిళా స్వశక్తి సంఘాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, వినియోగదారులు, కాగ్ సభ్యులు, కేబుల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త భారత్ అభియాన్ గోడ పత్రిక ఆవిష్కరణ



పరిగి, జూన్ 25(విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవాలు జూన్ 22 నుండి 26 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి పట్టణంలో సబ్ జైలు నందు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ చేతులమీదుగా నషా ముక్త భారత్ అభియాన్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి యువత మాదక ద్రవ్యాల బారినపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులలో మానసిక స్థితిలో మార్పులు, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం నిద్ర లేమి సమస్యలతో పాటు ఇతర మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. మెదడు, ఇతర అవయవాలకు నష్టం కలిగి వ్యాధుల ప్రమాదం పెరగడం రోగ నిరోధక శక్తి బలహీనపడటం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆర్థిక పరంగా పొదుపులు కోల్పోవడం, ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేక ఇతరులపై ఆధారపడవలసిన పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. యువత మాదకద్రవ్యాల పైన అవగాహన కలిగి ఉండి డ్రగ్స్ అమ్మకం కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో మనమందరం భాగస్వాములము కావాలని అన్నారు. ఈ మాదకద్రవ్యాల వ్యసనం నుండి కోలుకోవడం సాధ్యమేనని సరైన చికిత్స పద్ధతులతో చాలా మంది వ్యసనాన్ని అధిగమించి తమ జీవితాలను తిరిగి చక్కదిద్దుకున్నారని ఇటువంటి వారికి డి అడిక్షన్ సెంటర్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ రాష్ట్రశీలో ఉన్నటువంటి సెంట్రల్ జైళ్ల లో నివృత్తి డి అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల రహిత జీవితం వైపు మార్గనిర్దేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది గౌస్ పాషా, పరిగి ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ శోభన, జైలు సిబ్బంది హరికృష్ణ, ఫయాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటీ

పరిగి, జూన్ 25(విజన్ ఆంధ్ర ): పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బిజెపి యువ నాయకులు శ్రవణ్ సోదరి వివాహ వేడుకల్లో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, బిజెపి సీనియర్ నాయకుడు రామ్ రెడ్డి, జాక సురేష్, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కోకన్వీనర్ మనోహర్ గౌడ్, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రజలంతా సహకరించాలి

## - చైర్ పర్సన్ రజిత వెంకటేష్





పరిగి, జూన్ 25(విజన్ ఆంధ్ర ): భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంటింటి ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. గురువారం పరిగి పట్టణంలోని 16 వ వార్డులో ప్రారంభమైన ఇంటింటి సర్వేను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓలు, ఎన్యూమారేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, వృద్ధులకు దివ్యాంగులకు, నిరక్షరాస్యులకు ప్రతి అంశాన్ని వివరించి పారదర్శకంగా ఎస్ఐఆర్ ను నిర్వహించాలని కోరారు అదేవిధంగా ప్రజలంతా తమ ఇళ్ల వద్దకు వచ్చే బిఎల్ఏ లకు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులకు సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. బిఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శిస్తారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, బిఎల్ఏ, ఎన్యూమారేటర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి 'రాజ్యాధికార సమరభేరి' సభను జయప్రదం చేయండి

## రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్

మల్హర్, జూన్ 25 విజన్ ఆంధ్ర : జూలై 5న భువనగిరిలో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరగనున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు.మల్హర్‌రావు మండలం గురువారం తాడిచర్ల గ్రామంలో పర్యటించిన ఆయన.. బీసీ సంఘాల నాయకులు విజయగిరి సమ్మయ్య, జక్కం రాజేందర్, ఆకుల నర్సింగంలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ సభకు మల్హర్‌రావు మండలం నుండి భారీగా తరలివస్తామని బీసీ సంఘాల నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ మేనం సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాండూరులో జిల్లా ఆసుపత్రి ఉన్నట్లా... లేనట్లా..?

**--బోధనాసుపత్రిగా మారుస్తున్నట్లు పత్రికల్లో కథనాలు... వాస్తవమేనా..?.**

**--ప్రజల్లో నెలకొన్న అనుమానాలపై తాండూర్ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.**

**--జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగకపోతే పెద్దఎత్తున ప్రజా ఉద్యమం తప్పదు.**

**--బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి.**



తాండూరు జూన్ 25 (విజన్ ఆంధ్ర) తాండూరు జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగుతుందా లేదా? ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలు యథాతథంగా కొనసాగుతాయా...? పరిపాలనలో లేదా ఆసుపత్రి హోదాలో ఏవైనా మార్పులు జరుగుతున్నాయా అనే అంశాలపై ప్రభుత్వం అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి గురువారం ఒక ప్రకటనలో అన్నారు. తాండూరు ప్రజలకు దాదాపు రెండు దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వేలాది మంది పేదలకు ప్రాణాధారంగా నిలిచిన జిల్లా ఆసుపత్రి భవిష్యత్తుపై ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ పరిధి నుంచి కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ పరిధిలోని బోధనాసుపత్రిగా మారుస్తున్నట్లు పత్రికల్లో వస్తున్న కథనాలు ప్రజల్లో అనేక సందేహాలకు దారితీశాయి. తాండూరు జిల్లా ఆసుపత్రి కేవలం ఒక వైద్యశాల మాత్రమే కాదు. తాండూరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి. ముఖ్యంగా పేదలు, రైతులు, కార్మికులు, వృద్ధులు ఈ ఆసుపత్రిపైనే ఆధారపడుతున్నారు. అలాంటి ఆసుపత్రి భవిష్యత్తుపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది రాజ్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూరు ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి ప్రజల తరఫున ముందుకు వచ్చి పత్రికల్లో వస్తున్న కథనాలపై అధికారికంగా స్పందించాలి. జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగుతుందని, ప్రజలకు అందుతున్న వైద్య సేవలకు ఎలాంటి భంగం కలగదని స్పష్టమైన హామీ ఇవ్వాలి రాజ్ కుమార్ కోరారు. పేదల ఆరోగ్య హక్కులకు భంగం కలిగించే విధంగా జిల్లా ఆసుపత్రి సేవలు తగ్గించే ప్రయత్నం జరిగినా, లేదా తాండూరు ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా,అన్ని ప్రజాసంఘాలు, రాజకీయాలకు అతీతంగా తాండూరు ప్రజలతో కలిసి పెద్దఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని రాజ్ కుమార్ హెచ్చరించారు

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు



**- ఏఓ నరసింహారావు**

ఏన్కూరు, జూన్ 25(విజన్ ఆంధ్ర): పామాయిల్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి అవుకు నరసింహారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగును ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పామాయిల్ సాగుకు రైతులు మొగ్గు చూపాలని కోరారు. పంట వేసేటపుడు 2 నుంచి 3 అడుగుల లోతు గుంట తీసి 1-2 సంత్సరాల మొక్కలను నాటితే మొక్కల వేర్లు నేలలో కూచించుకుపోయి వర్షభావ పరిస్థితుల్లో ఎటువంటి నష్టం వాటిల్లకుండా దృఢంగా ఉంటాయని సూచించారు. అదే విధంగా పామ్ ఆయిల్ లో అంతర పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని, ఎకరాకు రూ. 4 వేల చొప్పున ప్రభుత్వం ఆర్ధిక సహాయం చేస్తుందని తెలిపారు. రైతులు పామ్ ఆయిల్ సాగును విస్తృతంగా సాగు చేసి మంచి లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సపావట్ సైదులు, రైతు సేవ కేంద్రం ప్రతినిధి సాయి, రైతులు బానోత్ సురేష్, బానోత్ రాజోలి, తదితరులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులుగా పెంద్రం రాజేశ్వర్ రావు

జన్నారం, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : తుడుం దెబ్బ జిల్లా ఉ పాధ్యక్షులుగా జన్నారం మండలానికి చెం దిన గిరిజన నాయకులు పేంద్రం రాజేశ్వర్ రావు ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇటీవ ల జరిగిన తుడుం దెబ్బ జిల్లా సంఘం సర్వసబ్య సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో మండలంలోని జన్నారం గ్రా మానికి చెందిన గిరిజన సంఘం నాయకులు పేం ద్రం రాజేశ్వర్ రావును జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సంఘం అబివృద్దికి సంఘం సబ్యు ల సమస్యల పరిష్కారం కొరకు నేను చేస్తున్న సేవ లను గుర్తించి నాకు ఈ పదవి అందించిన రాష్ట్ర నాయకత్వానికి అదేవిధంగా జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలువుతున్నాను అ ని అన్నారు. అందరిని కలుపుకొని సంఘం అబి వృద్దికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# హుస్నాబాద్‌లో ప్రారంభమైన ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు, పేరు సవరణలు మరియు ఇతర అవసరమైన మార్పుల కోసం నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. హుస్నాబాద్ మండలంలోని వంగరామయ్యపల్లె గ్రామంలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తాహసిల్దార్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్ఐఆర్



ఫారాలను సిబ్బందితో కలిసి ఓటర్లకు అందజేశారు. ఇప్పటికే ఓటర్లకు రాజకీయ పార్టీలకు ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించామని, ఇంటింటికి వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని తమ ఓటును కోల్పోకుండా చూసుకోవాలని సూచించారు.

# హనుమాన్ బస్తీలో ఇంటింటికీ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

బెల్లంపల్లి జూన్ 25 విజన్ ఆంధ్ర : భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 28వ వార్డులో గురువారం ఇంటింటికీ వెళ్లి ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. వీఆర్వో ధనుంజయ్, బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) రాజేశ్వరి, కనకధారలు ప్రతి ఓటరును కలిసి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వాటిని సక్రమంగా నింపే విధానంపై అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందజేస్తామని, ఓటర్లు పూర్తిగా నింపిన ఫారాలను తిరిగి బీఎల్ఓలు సేకరించి వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం యాప్‌లో నమోదు చేస్తారని వివరించారు.

ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఓటరు తన వివరాలను



జాగ్రత్తగా పరిశీలించి ఫారాలను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులు సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు నమోదు చేయడం, అనర్హుల పేర్లను తొలగించడం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట జూన్,25 (విజన్ ఆంధ్ర ) ప్రజా ఆరోగ్యం దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం లక్షెట్టిపేట లో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించి అధిక శాతం నమోదు అవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వైద్య రంగ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరిస్తూ, ఆధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై



ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది నిధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా రంగంలో ఆచరణాత్మక మార్పులను తీసుకువస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడం, తిరిగి సేకరించడం, వివరాల నమోదు అంశాలలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అయిజ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్

అయిజ జూన్ 25 ( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా నూతన ఇంచార్జ్ సబ్ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) ఎ. కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన స్టేషన్ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించి, విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. నేరాల నియంత్రణ, అసాంఘిక శక్తుల అణచివేతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

ఫిర్యాదులపై తక్షణ చర్యలు..

స్టేషన్కు వచ్చే ప్రతి బాధితుడికి సత్వర, పారదర్శక సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎస్ఐ కిరణ్ కుమార్ తేల్చిచెప్పారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని, జాప్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా, నిర్భయంగా పోలీసులను ఆశ్రయించి తమ సమస్యలను నివేదించవచ్చని ధీమా కల్పించారు.

ప్రజా భాగస్వామ్యంతోనే శాంతియుత సమాజం..

ప్రజల భద్రత, సంక్షేమమే పరమావధిగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్ఐ పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలతో సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. ఎక్కడైనా చట్టవ్యతిరేక పనులు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి, నేర రహిత సమాజ స్థాపనకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

## - రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

కారేపల్లి,జూన్ 24(విజన్ ఆంధ్ర) : అర్హత గల ఏ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకూడదని,బూత్ లెవెల్ ఏజెంట్లు సర్వే ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలిపారు.రైతు ఆశీర్వాద సభ జనసమీకరణలో భాగంగా కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తోటకూరి రాంబాబు అధ్యక్షతన గురువారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతుల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ అని,విత్తనాల దగ్గర నుంచి,పంటలు పండించేంతవరకు,పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేంతవరకు అహర్నిశలు రైతుల కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు.ప్రతిపక్షాలు సైతం మురిసిపోయే రీతిలో సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.గిట్టని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అబండాలు వేస్తుందని,కానీ ప్రజలు దీన్ని హర్షించరని అన్నారు.చింతకాని మండలం జగన్నాధపురంలో జరగబోయే రైతు ఆశీర్వాద సభకు మండలం నుండి భారీ స్థాయిలో ప్రజలు కార్యకర్తలు హాజరై ఆ సభను విజయవంతం చేయాలని కోరారు.గ్రామస్థాయిలో కమిటీలు నిర్వహించి,జన సమీకరణకు ప్రణాళికలు రచించి అధిక సంఖ్యలో సభకు హాజరయ్యే విధంగా చూడాలని కార్యకర్తలకు గ్రామ కమిటీలకు సూచించారు.ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హత గల ఏ ఒక్క ఓటరు నష్టపోకూడదని,బూత్ లెవల్ స్థాయిలో పార్టీ బిఎల్ ఏలు జాగ్రత్తగా సర్వే ప్రక్రియలు పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్,మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి రాంబాబు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వగడాల మంజుల,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ),నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్,గుడుపూడి తిరుమలరావు,మాజి మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్,సర్పంచులు హీరాలాల్,దండు ప్రవీణ్, రాందాస్,బీసీ సెల్ అధ్యక్షులు రమేష్, వార్డు మెబర్లు,అనీఫ్,జక్కుల కుమార్,బోడ సెట్రం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



గద్వాల జూన్ 25 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ, గద్వాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) గద్వాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎ. నాగరాజు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు పునాదులని, మాదక ద్రవ్యాల వినియోగం వారి ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. మాదక ద్రవ్యాల అలవాటు వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా హానికరమని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు స్నేహాలు, ఆకర్షణలకులోను కాకుండా విద్యపై దృష్టి కేంద్రీకరించాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించి అమలులో ఉన్న చట్టాలు, వాటి ఉల్లంఘనలకు విధించే శిక్షల గురించి వివరించారు. సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాదులు బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి అలవాట్లు పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త డంపింగ్‌కు చెక్ !

**-సీసీ కెమెరాలతో నిఘా.. ఉల్లంఘనలపై కఠిన చర్యలు**
**-రోడ్డు పక్కన వ్యర్థాలు పడేసిన వాహనం సీజ్**
**-పోలీస్ స్టేషన్‌కు తరలించిన అధికారులు**
**-సి డ డి వ్యర్థాలు, గార్బేజ్ డంపింగ్‌పై ప్రత్యేక పర్యవేక్షణ**
**-జరిమానాలతో పాటు వాహనాల స్వాధీనం హెచ్చరిక**
**-పరిశుభ్రత పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి: డిప్యూటీ కమిషనర్**

దుండిగల్, జూన్ 25 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ పరిధిలో రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో చెత్త, సి డ డి (కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్) వ్యర్థాలను అక్రమంగా పడవేసే వారిపై జీహెచ్ఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. పరిశుభ్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో

ఆయన విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు, ప్రజా ప్రదేశాల్లో అక్రమ డంపింగ్‌ను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ క్రమంలో గురువారం రోడ్డు పక్కన వ్యర్థాలను పడేస్తున్న ఓ వాహనాన్ని సీసీటీవీ కెమెరాల ఆధారంగా అధికారులు గుర్తించారు. పరిశీలనలో యూపీ ర్యాంప్ సమీపంలో జరిగిన ఒక ఘటన అనుకోకుండా జరిగినట్లు భావించినప్పటికీ, మరో ఘటనలో ప్రధాన రహదారి ఎమర్జెన్సీ లేన్‌లో ఉద్దేశపూర్వకంగా చెత్తను డంపింగ్ చేసి, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో స్పష్టంగా నమోదైంది. దీంతో వెంటనే స్పందించిన అధికారులు సంబంధిత వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజా ప్రదేశాల్లో చెత్తను పడవేయడం వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా, రహదారి భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతుందని అధికారులు పేర్కొన్నారు. చెత్త, నిర్మాణ వ్యర్థాలను నిర్దేశిత కేంద్రాల్లో మాత్రమే వేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిశుభ్రమైన దుండిగల్ నిర్మాణంలో ప్రజలు, వ్యాపార సంస్థలు, కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలని, నగర పరిశుభ్రత పరిరక్షణలో జీహెచ్ఎంసీకి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ విజ్ఞప్తి చేశారు.



చెత్త పారబోస్తే జరిమానా తప్పదు"

రహదారులు, ఖాళీ స్థలాలు, ఎమర్జెన్సీ లేన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో చెత్త లేదా నిర్మాణ వ్యర్థాలను పడవేసే వారిని సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేసే అవకాశముందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఉప్పరగూడెంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

చౌటకూర్ జూన్ 25 (విజన్ ఆంధ్ర):- మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో చెందిన గొల్ల కిష్టయ్య నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేశం, చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు మండల శివకుమార్, మహేందర్ రెడ్డి, రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కొత్త ఇంటిలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ సమీపంలో కారు అగ్నికి ఆహుతి.. ఏడుగురు యువకులు సురక్షితం

సత్తుపల్లి, (విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లా వేంసూరు మండలం పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ పాయింట్ సమీపంలో జాతీయ రహదారిపై ఓ కారు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి ఎర్రవరం వైపు కారులో ప్రయాణిస్తుండగా, వాహనం ముందు టైర్ ఒక్కసారిగా పేలిపోవడంతో కారు అదుపుతప్పి రహదారి పక్కనున్న రైలింగ్‌ను ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే కారులో మంటలు చెలరేగి, కొద్దిసేపటికే వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. అయితే, సమయస్ఫూర్తితో స్పందించిన యువకులు వెంటనే కారులో నుంచి బయటకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానికులు, హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంగనూర్ వాసి దారుణ హత్య

మంగనూరు, విజన్ ఆంధ్ర : మండల కేంద్రానికి చెందిన అరవింద్, శివాజీ, మంగనూరు గ్రామానికి చెందిన ఎండీ హాసన్ లు దళారులుగా కూడి మండలంలోని ఆయా గ్రామాల రైతుల నుండి మొక్కజొన్న, వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. వీరిలో మంగనూర్ గ్రామానికి చెందిన ఎండీ హాసన్(30) అనే వ్యక్తి షాదునగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 22న రాత్రి హత్యకు గురైనట్లు గురువారం వెలుగు చూసింది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత ఖరీఫ్ సీజనులో బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల రైతుల నుండి మొక్కజొన్న, వడ్లను ఈ ముగ్గురు పెద్ద ఎత్తున కొన్నారు. రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు నెల రోజులుగా అప్పుడు ఇప్పుడు ఇస్తాం అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. వీరి మాటలకు విసిగిపోయిన రైతులు తాము పంట డబ్బులు తమకు ఇప్పించాలని బుధవారం బిజినేపల్లి పోలీసులను కూడా ఆశ్రయించారు. దీనిపై బిజినేపల్లి పోలీసులు విచారణ చేపడుతుండగానే హత్యకు గురైన్నట్లు అక్కడి పోలీసులు తెలిపారు.

**భాగస్వాములపైనే అనుమానం**

మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల నుండి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన అరవింద్, శివాజీ, ఎండీ హాసనులు కొద్ది వారాలుగా వారికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని డబ్బుల కోసం రైతులు ప్రతి రోజు అరవింద్, శివాజీల ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఎండీ హాసన్ వద్ద రైతులకు చెందిన కొంత పంట డబ్బు ఉండటంతో అది ఇవ్వాలని శివాజీ, అరవిందులు అడిగారు. వీరు ముగ్గురు కలిసి షాద్ నగర్ పట్టణంలోని ఓ వెంచరులో కలిసి మద్య సేవించారు. ఆ తర్వాత హాసన్ హత్యకు గురి కావడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ హత్య ఎలా జరిగింది, ఎవరెవరు చేశారనే వివరాలు తెలియరాలేదు. కానీ కుటుంబ సభ్యులు, బంధువులు అరవింద్, శివాజీలపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని షాద్ నగర్ పోలీసులు తెలిపారు

# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

### మక్తల్ తాహసిల్దార్ సతీష్ కుమార్

మక్తల్, జూన్ 25 విజన్ ఆంధ్ర : "అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని పకడ్బందీగా ఎస్ఐఆర్ సర్వే నిర్వహించాలని మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్ అధికారులను, బీఎల్ఓలను ఆదేశించారు. గురువారం నుండి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ సర్వేకు సంబంధించిన మెటీరియల్‌ను, ఓటర్ నమోదు ఫారాలను మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం నుంచే ఆయన పంపిణీ చేశారు. బీఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు ఈ సర్వే ఫారాలను అందజేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మక్తల్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణా, మాగనూర్, మక్తల్, ఉట్కూర్, నర్వ, ఆత్మకూర్, అమరచింత అనే 7 మండలాలు, 284 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన మెటీరియల్‌ను ఆయా మండలాల బాధ్యత గల అధికారులకు అందజేయాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వీటిని బీఎల్ఓలకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటర్ లిస్టులో నమోదు చేసుకోవాలని, 2001 ప్రకారం ఓటర్ లిస్టులో పేర్లు ఉన్న వారిని మాత్రమే ఓటరు నమోదు చేసుకునే వారికి ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం నిర్మించుకున్న వారికి డబుల్ ఓట్లు ఉన్నవారిని బీఎల్‌వోలో వెరిఫికేషన్ చేసుకోవాలని అన్నారు. దాని ప్రకారం సర్వే నిర్వహించాలని తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజు. భూపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు."

# పేదల సొంతింటి కలే ప్రభుత్వ లక్ష్యం



### ట్రేడ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

**- వల్లంకుంట లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**

మల్హర్, జూన్ 24 విజన్ ఆంధ్ర : ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. వల్లంకుంట గ్రామంలో లబ్ధిదారులు కవ్వాల మంజుల-సంపత్, గడ్డం రవళి-ప్రేమ్ కుమార్‌ల ఇందిరమ్మ ఇళ్లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కటకం స్వప్న నరేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం పోచయ్య, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యురాలు నారా కల్పన, వార్డు సభ్యురాలు సరస్వతి, యూత్ నాయకులు రాజు, అనిల్, ప్రణయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బలం పెంచుకుంటున్న ఆర్ పి ఐ (అథావళే)

(జూన్ 25, లక్డీకాపూల్) : తెలంగాణ రాష్ట్రంలో రానున్న జి. హెచ్. యం. సి. కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)కైవసం చేసుకోవడం ఖాయమని జాతీయ ఉపాధ్యక్షులు బైగలా నాగేశ్వరరావు అన్నారు .బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమానికి

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్మాల శివరాజ్ అధ్యక్షత వహించారు కొర్ కమిటీ సమావేశం లక్డీకాపూల్లోని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథ్వలే సౌత్ ఇండియా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు బైగలా నాగేశ్వరరావు జాతీయ కార్యదర్శి కొంపల్లి ప్రభుదాస్ , సౌత్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరేణి శ్రావణ్ కుమార్, సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి గోల్లపల్లి నాగరాజు ,రాష్ట్ర అధ్యక్షులు పసుల రావి కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహ లత, మహిళా ఇంచార్జి మెతరి రోజ అలాగే వివిధ జిల్లాల, మండలాల నాయకులు కొర్



కమిటీ నాయకులు పాల్గొని కొన్ని తీర్మానాలు చేశారు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా స్థాయి మండలాల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్తామన్నారు . ఈ నెలా 21 వ తేదీన కొందరు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పత్రిక ప్రకటనలు చేయడాన్ని కొర్ కమిటీ ముక్తకంఠంతో ఖండించారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆంద్ర నాయకులు పెత్తనం చేయాలని చుస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు .ఇట్టి విషయాన్ని జాతీయ అధ్యక్షులు సామాజిక న్యాయ శాఖ మరియు సాధికారత శాఖ మంత్రి వర్యులు రాందాస్ అథవలె గారి ద్రుష్టికి తీసుకువెళ్లి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు .కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయింది అని ఆ పార్టీకి వ్యతిరేకంగా తెలంగాణ డాక్టర్ అంబేద్కర్ సచివాలయం ముందు సుమారుగా రెండు వేల మందితో నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం హైదరాబాద్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుంగపిండి రమేష్ , పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇస్రాం శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ సాంబ , సంజీవరావు, కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ మహేష్ బాబు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెద్ద మనసుతో చదువుల తల్లికి ఆర్థిక సహాయం

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు జూన్ 25 (విజన్ ఆంధ్ర) : బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో చదువుకునేందుకు నిరుపేద విద్యార్థినికి చదువుల తల్లికి మానవత్వం దృక్పథంతో ఆర్థిక సహాయం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందించారు. గత రెండు సంవత్సరాలుగా బీఎస్ నర్సింగ్ కి అయ్యే ఖర్చులను భరిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారం అందిస్తున్నారు.

విద్య అనేది ప్రతి మనిషి జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని, పేదరికం కారణంగా ఎంతోమంది విద్యార్థులు తమ విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించడం సమాజ బాధ్యతన్నారు. పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన రాజు సునీతల కుమార్తె ఒక పేద కుటుంబంలో జన్మించిన విద్యార్థికి చదువుపై ఎంతో ఆసక్తి ఉన్నప్పటికీ, పాఠశాల ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, ప్రయాణ ఖర్చులు వంటి అవసరాలను తీర్చడం కష్టమవుతుందని, ఆర్థిక సమస్యల కారణంగా మానస చదువును వదిలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి విషయం చేరవేర్చారు. కుటుంబం యొక్క యోగ క్షేమాలు తెలుసుకున్నాడు. వారికీ ముగ్గరు సంతానమని రాజు కూడా ఆరోగ్యం బాగు లేక చనిపోవడంతో కుటుంబ పెద్ద దిక్కు లేకపోవడంతో గత సంవత్సరం సూగురు వెళ్ళినప్పుడు రాజు ఇంటి దగ్గరకు వెళ్ళి మానస చదువులకు అయ్యే పూర్తి బాధ్యత తనదేని మాట ఇవ్వడం జరిగిందన్నారు.గత సంవత్సరం ఆమె చదువులకు అయ్యే ఖర్చులు ఇచ్చి ఈసంవత్సరం కూడా అకాడమిక్ ఇయర్ స్టార్ట్ అవ్వడం తో ఆమె చదువులకు కావాల్సిన డబ్బులను సమాకూర్చి ఆమెకు ఇవ్వడం జరిగిందన్నారు.ఏదో మాట వరుసకు చెప్పాము మనకెందుకు లే అనుకునే ఈ రోజుల్లో గుర్తుంచుకొని మరి ఆ పేదింటి బిడ్డకు మద్దతుగా నిలిచిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి పలువురు ధన్యవాదములు తెలియజేసారు.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వారికీ ఆర్థిక సహాయం అందిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోగలరని, సహాయం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తమ కలలను సాకారం చేసుకునేందుకు వారు మరింత కృషి చేస్తారని,చరిత్రలో ఎంతోమంది మహనీయులు పేదరికాన్ని అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. అందిన సహాయం వారి జీవితాలను మార్చిందన్నారు. నేటి పేద విద్యార్థులకు అందించే ఆర్థిక చేయూత కూడా రేపటి శాస్త్రవేత్తలు, వైద్యులు, ఉపాధ్యాయులు, నాయకులను తయారు చేయగలదన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పేద విద్యార్థులకు సహాయం చేయాలనీ. ఒక విద్యార్థికి అందించిన చిన్న సహాయం అతని జీవితాన్ని వెలిగించడమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుంటే దేశ భవిష్యత్తు కూడా ప్రకాశవంతంగా ఉంటుందన్నారు.పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించడం ఒక గొప్ప మానవతా సేవని అన్నారు

కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండల అధ్యక్షులు వనం రాములు మాజీ మున్సిపల్ చైర్మన్ కర్రెస్వామి పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి ముఖ్య నాయకులు రాజశేఖర్ వెంకటేష్ గోవిందు నాయుడు వడ్డె రమేష్ మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి వి పి సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కొత్తకోట జూన్ 25 (విజన్ ఆంధ్ర) : భారతదేశ 7వ ప్రధానమంత్రి వి.పి. సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు భారతదేశ 7వ ప్రధానమంత్రి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన గొప్ప నాయకుడు వి.పి. సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు గౌనికాడి రాములు యాదవ్, బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వి.పి. సింగ్ దేశంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు చేపట్టారని, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనేత అని కొనియాడారు. ముఖ్యంగా మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి బీసీలు, అణగారిన వర్గాలకు విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. వి.పి. సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, యువత ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు సామాజికవేత్తలు పాల్గొని వి.పి. సింగ్‌కు ఘన నివాళులర్పించారు.ముంత మంజుల రామకృష్ణ యాదవ్ కౌన్సిలర్ కొత్త గంగాధర్ ముదిరాజ్ హోటల్ కురుమూర్తి నజీర్ కుమ్మరి కొండన్న శ్రీనివాసులు జె ఆర్ కుమార్ శివన్న విజయ్ కుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ప్రారంభమైన (ఎస్ఐఆర్-సర్) సర్వే ప్రక్రియ



కారేపల్లి జూన్ 24 (విజన్ ఆంధ్ర) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్-సర్) సర్వే ప్రక్రియ మండల వ్యాప్తంగా ప్రారంభమైంది.దీనిలో భాగంగా అర్హులైన ఓటర్ల నమోదు,తప్పుల సవరణ ఓట్ల తొలగింపు కోసం బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వేను చేపట్టారు.గురువారం సింగరేణి గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించారు.ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశలో బిఎల్వోలు గడప గడపకు తిరుగుతూ ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు.ఈ సందర్భంగా కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ ) మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో కొత్త ఓటరు నమోదు,సవరణలు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను బిఎల్వోలు సేకరిస్తారని,ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫామ్ అందజేస్తారని అన్నారు.అందజేసిన ఫామ్ ను పెన్సిల్ తో వివరాలను నమోదు చేసి మరల బిఎల్ఓ కి అందజేయాలని సూచించారు.ఓటర్ కార్డులో తప్పులు,సవరణలు ఉన్న ఇందులో సరిచేసుకొని అవకాశం ఉంటుందని అన్నారు.అర్హులైన ప్రతి ఓటరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు,కార్యదర్శి నెహ్రు,వార్డు మెంబర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా గురువారం ప్రారంభించిన బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తిమ్మాపూర్, ఎదులాబాదులలో జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీకు ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇస్తున్నారని, ఎన్రోల్ మెంట్ యాప్ ద్వారా అప్ లోడ్ చేసే ప్రక్రియను బిఎల్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరికి రెండు పత్రాలు అందజేస్తున్నామని, సెల్ ఫోన్ లో క్యూఆర్ కోడ్ ద్వారా అప్ లోడ్ చేస్తున్నామని బిఎల్ ఓలు వివరించారు. ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, సంబంధిత అధికారులు ు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం!!

**యువత మేల్కొనండి... డ్రగ్స్ తరిమికొట్టండి**

**విద్యార్థుల ప్రతిజ్ఞ, పోలీస్ సిబ్బంది మద్దతు**

**తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలి**

**2టౌన్ ఎస్.హెచ్.ఓ. ఎన్. ప్రసాదరావు**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : యాంటీ డ్రగ్స్ వీక్ సందర్భంగా గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం ఒక వినూత్న చైతన్య కార్యక్రమం జరిగింది. స్థానిక స్పందన హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ భారీ మానవహారం సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ, నేటి యువత తెలియకుండానే సిగరెట్ స్మోకింగ్, గంజాయి వంటి ప్రాణాంతక మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన భవిష్యత్తును చీకట్లోకి నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "యువత మేల్కొనండి... డ్రగ్స్ను తరిమికొట్టండి" అంటూ ఆయన ఇచ్చిన పిలుపు అక్కడ చేరిన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ముఖ్యంగా, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, వారి తిరుగులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చెడు మార్గాల వైపు వెళ్లకుండా వారిని సన్మార్గంలో ప్రోత్సహించాల్సిన బాధ్యత కుటుంబాలపైనే ఉందనే నిజాన్ని ఆయన చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో సంకల్పించిన ఈ మహా యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, మహమ్మారిలా మారుతున్న మాదకద్రవ్యాలను వేళ్లతో సహా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే పాఠశాల విద్యార్థులందరితో డ్రగ్స్ నిరోధక ప్రతిజ్ఞ చేయించి, వారిలో సామాజిక బాధ్యతను నింపారు. సమాజంలో ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ సేవించినా లేదా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 8712671111 కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యసనాలపై సమరం ప్రకటించిన ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ పోలీస్ సిబ్బంది సిహెచ్. రాజయ్య, విశ్వనాథ్, ప్రదీప్ రెడ్డి, అష్రాఫ్, దేవేందర్ రావు, విజయమణిలతో పాటు స్పందన స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# మాదకద్రవ్యాలకు చెక్.. క్రీడలకు జై !



-జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

-42 జట్లు.. 260 మంది క్రీడాకారుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

-బాలికలు, బాలురు, పౌరుల జట్ల మధ్య హోరాహోరీ పోటీలు

-విజేతలకు బహుమతులు అందజేసిన డీసీపీ ఎన్. కోటి రెడ్డి

-యువతలో మత్తుపదార్థాలపై చైతన్యమే లక్ష్యం

-మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా క్రీడాకారులతో ప్రతిజ్ఞ

జీడిమెట్ల, జూన్ 25 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, మత్తుపదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టోర్నమెంట్‌లో మొత్తం 42 జట్లు పాల్గొనగా, అందులో 10 బాలికల జట్లు, 16 బాలుర జట్లు, 16 పౌరుల జట్లు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్థానిక పౌరులు కలిపి మొత్తం 260 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, శారీరక విద్య ఉపాధ్యాయులు కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగి రెడ్డి మాట్లాడుతూ, మత్తుపదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, వాటికి దూరంగా ఉండి విద్య, క్రీడా రంగాల్లో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలిపారు. జీడిమెట్ల ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, స్థానిక పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. యువతలో చైతన్యం నింపుతూ, క్రీడల ద్వారా సమాజానికి సానుకూల సందేశాన్ని అందించిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

## - వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి

వెల్దండ: జూన్ 25 (విజన్ ఆంధ్ర) : మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే సామాజిక శాపమని, వాటి నిర్మూలనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ...

మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ రెడ్డి, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, అన్ని కళాశాల ప్రిన్సిపాల్స్, పోలీస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు ,యువకులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ల చలో హైదరాబాద్...



బోధన్, జూన్25 (విజన్ ఆంధ్ర) : హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ లో గురువారం నిర్వహించే ధర్నాలో పాల్గొనడానికి బోధన్, సాలూర మండలాల ఉప సర్పంచ్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బోధన్, సాలూర మండలాల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు అనే విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. చెక్ పవర్ 2018 లోనే పంచాయతీ రాజ్ చట్టం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్ కు గౌరవ వేతనం కల్పించాలని కోరారు. గ్రామ పంచాయతీ చేసే తీర్మానంలో ఉప సర్పంచ్ సంతకం కల్పించాలని పేర్కొన్నారు. వార్డులో జరిగే అభివృద్ధి పనిలో ఆ వార్డుకు సంభందించిన వార్డు సభ్యుని పేరు రాయాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసే శిలాఫలకంలో ఉప సర్పంచ్ పేరు తప్పని సరిగా రాసే విధంగా వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ లను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి వెనుకాడబోమన్నారు.

# నీ జ్ఞాపకాలు మా మదిలో చిరస్థాయే...

చేవెళ్ల, జూన్ 29 (విజన్ ఆంధ్ర): కాలం ఎంత వేగంగా పరిగెత్తినా కొన్ని జ్ఞాపకాలు మాత్రం చెరిగిపోవు. 2012లో రోడ్డు ప్రమాదంలో అకాలంగా దూరమైన బురాన్ నరేందర్ (సాయి) జ్ఞాపకాలు నేటికీ అతని స్నేహితుల హృదయాల్లో సజీవంగానే ఉన్నాయి. 14వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన సమాధి వద్దకు చేరుకున్న మద్దెల చింటు, సున్నపు ప్రవీణ్, బేగరి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చిన్ననాటి నుంచి కలిసి ఆడిన ఆటలు, పంచుకున్న నవ్వులు, గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. పాఠశాల రోజుల నుంచి నరేందర్ అందరితో కలిసిమెలిసి ఉంటూ స్నేహానికి ప్రత్యేక విలువ ఇచ్చేవాడని వారు పేర్కొన్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో పలకరిస్తూ స్నేహితుల కష్టసుఖాల్లో అండగా నిలిచిన అతని వ్యక్తిత్వం మరువలేనిదని గుర్తుచేసుకున్నారు. కాలం గడుస్తున్నకొద్దీ అతని జ్ఞాపకాలు మరింత దగ్గరవుతున్నాయని, అతనితో గడిపిన ప్రతి క్షణం తమ జీవితాల్లో అమూల్యమైన అనుభూతిగా మిగిలిపోయిందన్నారు. నువ్వు మాతో లేకపోయినా నీ జ్ఞాపకాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి. నీ స్నేహం, నీ ఆప్యాయత మా జీవితాల్లో చెరగని ముద్రగా నిలిచిపోయాయి అంటూ కన్నీటి నివాళి అర్పించారు. అనంతరం బురాన్ నరేందర్ (సాయి) ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రైవేటు పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని
- అచ్చంపేట ఆర్డీవోకు యువసేన నాయకులు వినతిపత్రం అందజేత

అచ్చంపేట జూన్ 25 ( విజన్ ఆంధ్ర) : ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని గురువారం యువసేన ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా

యువసేన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గంజాయి వెంకటేష్..మాట్లాడుతూ..

ఫీజుల నియంత్రణ చట్టంను పూర్తి స్థాయిలో అమలు చెయ్యాల ని డిమాండ్ చేశారు.

విద్యా హక్కు చట్టం వెంటనే అమలు చెయ్యాలని

విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర కొత్త అడ్మిషన్ పేరిట

అడ్మిషన్ ఫీజులు తీసుకుంటున్న పాఠశాలల పైన కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

అడ్మిషన్ ఫీజులు తీసుకున్న ప్రవేట్ పాఠశాలల నుంచి చెల్లించిన డబ్బులు వినెక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం అనుమతించిన సంఖ్యకు మించి బిల్డింగ్ లో విద్యార్థులు ఉన్న పాఠశాలలను వెంటనే గుర్తించాలి, కఠినచర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఉదా : ఏదేని ఒక పాఠశాలకు బిల్డింగ్ నమూనాను బట్టి ఆ పాఠశాలలో 300 మాత్రమే పాఠశాల బిల్డింగ్ కి ప్రభుత్వ అనుమతి పొందితే అంతకి మించి విద్యార్థులు పాఠశాలలో ఉంటే చట్టరీత్యా అది నేరం.

ప్రవేట్ పాఠశాలలో హాస్టల్ పెట్టుకునటకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా చేస్తూ చర్యలు చేపట్టాలి. అనుమతి లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్న ప్రవేట్ పాఠశాలల పైన చర్యలు చేపట్టాలి.

ఆర్టీవో అనుమతి పొందిన వాహనాలలోనే విద్యార్థులకు ఉపయోగించాలి.

స్కూల్ బస్సులలో అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించకుండా చర్యలు చేపట్టాలి.

ప్రవేట్ పాఠశాలలో టై, బెల్ట్ , బుక్స్, డ్రెస్, బాడ్జ్ అమ్ముతున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.

సెలవ్ రోజులలో ఎలాంటి తరగతులను నిర్వహించకుండా చూడాలి.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యతగా పెట్టాలి.

ప్రతి ఒక్క పాఠశాలకు పాఠ్య పుస్తకాలను సరైన సమయంలో పంపాలి.

ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మొతే సాయి, అనిల్, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# వ్యసనాలకు స్వస్తి, క్రమశిక్షణే విద్యార్థులకు ఆస్తి: ఎస్సై కేశవ

## - మాదక ద్రవ్యాలకు దూరంగా బంగారు భవిష్యత్తు వైపు
## - చర్ల గురుదేవ్ విద్యాలయంలో అవగాహనా సదస్సు

చర్ల, జూన్ 25 (విజన్ ఆంధ్ర): స్తానిక గురుదేవ్ విద్యాలయంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా అవగాహనా సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై కేశవ మాట్లాడుతూ డిసెంబర్ 1987లో సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి (యూ ఎన్ ) జనరల్ అసెంబ్లీ, జూన్ 26ను అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ దినంగా అధికారికంగా గుర్తిస్తూ తీర్మానం ఆమోదించిందని నాటి నుంచి నేటికీ మాదకద్రవ్యాల అలవాటు పై అవగాహన సదస్సు జరుగుతూనే వస్తున్నాయని యువత చెడు మార్గాలను అన్వేషించకుండా ఉండాలని, విద్యార్థులకు సామాజిక బాధ్యత, భద్రతా ప్రమాణాలపై దిశానిర్దేశం చేశారు,ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని, ముఖ్యంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు, ఆకర్షణలకు లేదా ప్రలోభాలకు లోనై జీవితాన్ని ప్రమాదంలో పడేసుకోవద్దని, వ్యసనాలకు దూరంగా ఉంటూ కీర్తిని సంపాదించుకోవాలని సూచించారు, రోడ్డు భద్రతపై కూడా ఆయన ప్రత్యేకం మాట్లాడుతున్ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రాణాలను కాపాడే కవచం వంటి హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు తెలియజేసి వారిలో కూడా మార్పు తీసుకురావాలని కోరారు, చట్టపరంగా మైనర్లు వాహనాలు నడపడం నేరమని, ఇది ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు, కారు ప్రయాణాల్లో సీటు బెల్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చిన్నపాటి జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను అరికడతాయని పేర్కొన్నారు, అత్యవసర సమయాల్లో విద్యార్థులకు తోడుగా ఉండే వివిధ రకాల హెల్ప్ లైన్ సేవలను ఆయన పరిచయం చేశారు, పోలీస్ శాఖ, సామాజిక భద్రత మరియు పిల్లల రక్షణ కోసం పనిచేసే వ్యవస్థల ద్వారా పొందే సాయం గురించి వివరించారు, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హచ్ .జి వి ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణతో విలువలతో కూడిన జీవనం సాగించేందుకు నమస్కృతి అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తద్వారా తల్లిదండ్రులను గౌరవించడం సమాజం పట్ల క్రమశిక్షణ కలిగి ఉండటం వంటి అలవాట్లు తప్పకుండా దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు, విద్యార్థుల బాధ్యతాయుతమైన ప్రవర్తనపై ఆశావహ దృక్పథాన్ని వ్యక్తపరిచారు, మత్తు పదార్థాల నివారణలోనూ రోడ్డు భద్రతా నియమాల అమలులోనూ ఎస్సై కేశవ చూపిన చొరవను కొనియాడుతూ, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సమన్వయకర్తలు ఎం.వి సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చర్ల కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం



## - జిల్లా అధ్యక్షురాలితో మండల నేతల భేటీ

చర్ల, జూన్ 25 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నను చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఆయన ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం మరియు మండల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు, గ్రామ స్థాయి నుండి సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, తద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని నిర్ణయించారు ,

ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరవేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు, పార్టీ అధిష్టానం నిర్దేశించిన మార్గంలో మండలంలోని కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీని అగ్రగామిగా నిలబెడతామని తెలిపారు, పార్టీ విజయానికి కార్యకర్తలే వెన్నెముక అని తోట దేవి ప్రసన్న పేర్కొన్నారు, ప్రతి గ్రామంలో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని మరింతగా చూరగొనేలా సేవా కార్యక్రమాలను ఉధృతం చేయాలని సూచించారు, జిల్లా మరియు మండల స్థాయి నాయకత్వం మధ్య జరిగిన ఈ భేటీ పార్టీ భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేయడంతో పాటు బంధాన్ని మరింత బలోపేతం చేసింది, ఈ కార్యక్రమంలో యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి బాధ్యత

అయిజ జూన్ 25 ( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణ కేంద్రంలో ఐజ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీఖిఎ అశ్ శీ ఎతీబస్త్రంరి-మన కుటుంబాలకు ఒక హామీ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అయిజ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐజ పట్టణ ఇన్చార్జి ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ డ్రగ్స్, మద్యం లాంటి ప్రమాదకరమైన వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండాలని తెలియజేశారు. అలాగే డ్రగ్స్, మద్యం తీసుకుంటున్న వారిని మీకు తెలిసిన అధికారులకు పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులందరూ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి వారందరూ కూడా ఒక ఉన్నత స్థాయిలో ఎదిగి మీ యొక్క గ్రామ, తల్లిదండ్రుల యొక్క పేరును ఒక మంచి స్థాయిలోకి తీసుకొని వెళ్లాలని విద్యార్థులకు తనదైన శైలిలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మత్తుపదార్థాల అవేర్నెస్ గురించి గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుండి స్థానికంగా ఉన్న మేడికొండ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలలో వాటిని సేవించకుండా స్ఫూర్తిని తీసుకురావడానికి విద్యార్థులు, పోలీస్ శాఖ వారు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు వెంకటేష్, నరేష్, కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో 4వ విడత మెగా సర్జికల్ క్యాంపును ప్రారంభించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట జూన్ 25 ( విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో నాలుగో విడత మెగా సర్జికల్ క్యాంపును గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించి రోగులను పరీక్షించారు ఈ క్యాంప్‌లో ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్న రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వయంగా పరిశీలించి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు గతంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో ఈ ప్రాంతంలోని అనేకమందికి సర్జికల్ ఆపరేషన్లో నిర్వహించడం జరిగిందన్నారు ఈ నల్లమల ప్రాంతంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక స్తోమత లేని వారికి ఈ క్యాంపు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ శ్రీనివాసులు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ తార సింగ్, డాక్టరు మహేష్ రామకృష్ణ ప్రతిప్ రాజ్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల

పరిగి, జూన్ 25(విజన్ ఆంధ్ర ): పరిగి పట్టణంలోని ఆయా ఫంక్షన్ హాల్ లలో జరిగిన వివాహా వేడుకలతో పాటు దోమ మండలం దిర్సంపల్లి గ్రామంలోని పటేల్ గార్డెన్ లో జరిగిన మోత్కూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నర్సిములు కూతురి వివాహ వేడుకల్లో, తిమ్మాయిపల్లి గ్రామంలోని ఎస్ జీ గార్డెన్ లో జరిగిన 10టీవీ రిపోర్టర్ రేవంత్ రెడ్డి సోదరి వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధువు వరులను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆశీర్వదించారు. వారితో పాటు మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ తహర్ అలీ, బిఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జూన్ 30న చౌక ధరల దుకాణాల డీలర్ల ఎంపిక ప్రవేశ పరీక్ష

## ఆర్డీవో శ్రీనివాసరావు

గద్వాల జూన్ 25 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి జూన్ 30న గద్వాల ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆర్డీవో శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని 14 చౌక ధరల దుకాణాల డీలర్ పోస్టులకు విడుదల చేసిన నోటిఫికేషన్‌కు వివిధ మండలాల నుంచి మొత్తం 148 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అయితే అలంపూర్ మండలంలోని క్యాతూర్ చౌక ధరల దుకాణం డీలర్ నోటిఫికేషన్‌పై వచ్చిన అభ్యంతరాల కారణంగా ఆ గ్రామానికి సంబంధించిన ప్రవేశ పరీక్షను తాత్కాలికంగా వాయిదా వేసి,మిగిలిన 13 డీలర్ పోస్టులకు 144 మంది అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 10.30 గంటలకే గద్వాల ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని,పరీక్ష సమయం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డు వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో పాటు దరఖాస్తు ఫారమ్ జిరాక్స్ ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్లు,క్యాలిక్యులేటర్లు, డిజిటల్ గడియారాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఈ ప్రవేశ పరీక్ష 60 నిమిషాల వ్యవధితో 50 మార్కులకు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రశ్నాపత్రం బహుళ ఎంపిక (వీబశ్రీఅజూశ్రీవ జష్ట్రశీఱఎవ ుబవర్‌ఱశీఅం -- వీజుు)విధానంలో ఉంటుందని,ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడతాయని, సరైన సమాధానాన్ని ఏ/బి/సి/డి రూపంలో బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అభ్యర్థులు సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగానే డీలర్ల ఎంపిక చేపట్టబడుతుందని తెలిపారు. పరీక్షకు సంబంధించిన మోడల్ ప్రశ్నాపత్రాన్ని ముందుగానే అందుబాటులో ఉంచినందున అభ్యర్థులు దాని ఆధారంగా సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత మండల తహసీల్దార్లు తమ కార్యాలయ నోటీసు బోర్డులపై ఈ ప్రకటనను ప్రదర్శించి,దరఖాస్తు చేసిన ప్రతి అభ్యర్థికి పరీక్ష వివరాలను తెలియజేయాలని, అలాగే పరీక్ష రోజున సంబంధిత గిర్దావర్ మరియు జీపీఓ అధికారులు విధిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసరావు ఆదేశించారు.

# ప్రభుత్వ నిబంధనలకు పాతర...!



**ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ టేకులపల్లిలో మాంటిస్సోరీ పాఠశాల నిర్వహణపై సేవాలాల్ సేన ఆగ్రహం.**

**అన్ని శాఖల అనుమతులు లేని పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి -- సేవాలాల్ సేన మండల అధ్యక్షులు భానోత్ కిషన్ నాయక్ డిమాండ్**

టేకులపల్లి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : గిరిజన ప్రాంతాల పరిరక్షణ కోసం అమలులో ఉన్న ఏజెన్సీ చట్టాలను, విద్యాశాఖ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో నడుస్తున్న ఓ ప్రైవేట్ మాంటిస్సోరీ పాఠశాలపై సేవాలాల్ సేన మండల అధ్యక్షులు భానోత్ కిషన్ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మండల కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ సేన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజనేతర యజమాని ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ విద్యాసంస్థకు కేవలం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) అనుమతి మాత్రమే ఉందని, మిగిలిన ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేవని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలకు నిర్దేశిత దూరంలోనే ప్రైవేట్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, స్థానిక టేకులపల్లి యూపీఎస్ పాఠశాలకు కేవలం 200 మీటర్ల దూరంలోనే ఈ పాఠశాల ఏర్పాటు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులకు కనీస ఆటస్థలం కూడా లేని పాఠశాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయని ప్రశ్నించిన కిషన్ నాయక్, పిల్లల భద్రతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలకు ఆటస్థలం, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య ప్రమాణాలు, భవన భద్రతా ధ్రువీకరణలు తప్పనిసరిగా ఉండాలని గుర్తుచేశారు. అదేవిధంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎన్‌వోసీ, ఆర్ అండ్ బీ శాఖ ఫిట్‌నెస్ సర్టిఫికేట్, గ్రామ పంచాయతీ అనుమతి, వైద్య ఆరోగ్య శాఖ సానిటేషన్ సర్టిఫికేట్ వంటి కీలక పత్రాలు లేకుండానే పాఠశాల నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న ప్రత్యేక చట్టాలను పక్కనబెట్టి, గిరిజనేతరులు విద్యాసంస్థలు నిర్వహించడం, అధిక ఫీజుల పేరుతో నిరుపేద తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులు, ప్రభుత్వ విద్యాసంస్థల మనుగడను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, అన్ని అనుమతులు, నిబంధనలు పరిశీలించి చట్టవిరుద్ధంగా నడుస్తున్నట్లయితే వెంటనే పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గిరిజన సంఘాలు, తల్లిదండ్రులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భానోత్ కిషన్ నాయక్ హెచ్చరించారు.



## నిర్మల్ పట్టణంలోని ఈద్గాం (వార్డ్ నెం. 32) లో కోతుల పట్టివేత కార్యక్రమంవిజయవంతం..

నిర్మల్ జిల్లా, జూన్ 25(విజన్ ఆంధ్ర) ; నిర్మల్ పట్టణంలోని ఈద్గాం (వార్డ్ నెం.32) లో నిర్వహించిన ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమంలో మొత్తం 38 కోతులను పట్టుకొని కవ్వాల్ అటవీ ప్రాంతానికి సురక్షితంగా తరలించారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పట్టుబడిన కోతులను కవ్వాల్ అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రఫీ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ఫారాలను బిఎల్ఓలె పంపిణీ చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ జూన్ 25 విజన్ ఆంధ్ర : "మక్తల్ మున్సిపాలిటీలో పెద్ద సంఖ్యలో ఓటర్లు నమోదై ఉన్నందున, ఓటర్ల నమోదు, ధృవీకరణ, తొలగింపు ప్రక్రియలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని జిల్లా పరిపాలన, రెవెన్యూ, ఎన్నికల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శ్రీను అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ఫారాలను రాజకీయ నాయకుల ద్వారా కాకుండా, బీఎల్‌వోలే ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాజకీయ నాయకుల ద్వారా దరఖాస్తు ఫారాలు పంపిణీ చేస్తే కొందరు అక్రమంగా లబ్ధి పొందే అవకాశం ఉందని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు, 22 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 21,449 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యాక మున్సిపాలిటీలో వాస్తవ ఓటర్ల సంఖ్య వెల్లడవుతుందని అధికారులు



పేర్కొన్నారు. గురువారం మక్తల్ మున్సిపాలిటీలో వార్డు సభ్యులు, బీఎల్‌వోలతో తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ మేనేజర్ గులాం మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ విస్తరణ అనంతరం ఇతర గ్రామాల నుంచి వలస వచ్చి శాశ్వత నివాసం ఏర్పరచుకున్న వారి ఓటు నమోదును నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. గతంలో నివాసం ఉన్న ప్రాంతంలోని ఓటు వివరాలను ధృవీకరించడంతో పాటు, 2001 ఓటర్ల జాబితా ఆధారంగా అవసరమైన నిర్ధారణ చేపట్టాలని తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారి నమోదు విషయంలో వారి తల్లిదండ్రుల ఓటరు నమోదు వివరాలను కూడా పరిగణనలోకి తీసుకుని అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలని సూచించారు.

ఈ సమావేశంలో వార్డు సభ్యుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు ఓటర్లు రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రశ్నించారు. దీనికి స్పందించిన అదనపు కలెక్టర్ శ్రీను, ఈ నెల 31వ తేదీ తర్వాత అలాంటి ఓటర్లను గుర్తించి, వారి అభీష్టం మేరకు ఏ ప్రాంతంలో ఓటు కొనసాగించాలనుకుంటున్నారో ఆ అవకాశం కల్పిస్తామని తెలిపారు. బీఎల్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాలలు ప్రారంభమైనా, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ బాధ్యతలు ఉన్నా, ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఎల్‌వోలను విధుల నుంచి తొలగించే అధికారం తనకు లేదని, ప్రక్రియ ముగిసిన తర్వాత ఎన్నికల అధికారుల అనుమతితో బీఎల్‌వో బాధ్యతల నుంచి తప్పుకునే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ శ్రీను వివరించారు."

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో వైద్యాధికారి డా. కంచర్ల వెంకటేష్ పిలుపు**



టేకులపల్లి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) :ఈ నెల 28వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డా. కంచర్ల వెంకటేష్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ వేపూరి రవీందర్ నాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డా. వెంకటేష్ మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల్లో పోలియో వ్యాధిని పూర్తిగా నివారించేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఒకే రోజు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. సాధారణ టీకాల కార్యక్రమంలో ఇచ్చే పోలియో డోసులకు అదనంగా పల్స్ పోలియో కార్యక్రమంలో మరోసారి పోలియో చుక్కలు అందజేయడం జరుగుతుందని చెప్పారు.మండలంలోని అర్హులైన పిల్లలందరికీ ఈ సేవలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో మొత్తం 4,562 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 50 బూత్‌లు ఏర్పాటు చేయడంతో పాటు 5 ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల సహకారంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మట్టా సరోజిని, ఏపీఓ శ్రీనివాస్ రావు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి పున్నమయ్య, గుజ్జా విజయ, కౌసల్య సింగ్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు లక్ష్మి, నిర్మల, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# జులై 6న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- చాకలి సాధన సమితి జిల్లా అధ్యక్షులు గోపరాజు సాంబాలక్ష్మి చాకలి**



భూపాలపల్లి జిల్లా జూన్ 25(విజన్ ఆంధ్ర ) చాకలి సాధన సమితి తొమ్మిదవ వార్షికోత్సవ మహాసభను చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు భూపాలపల్లి జిల్లాలో చాకలి సాధన సమితి వివరించారు అట్టి కార్యక్రమంలో జూలై ఆరవ తేదీన జరగబోయే చాకలి సాధన సమితి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క సభలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై నిర్మాణం చేయాలని అలాగే చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వలు డిమాండ్లపై ఈ యొక్క మహాసభను నిర్వహించబోతున్నారు ఇట్టి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చాకలి సాధన సమితి సభ్యులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య జిల్లా అధ్యక్షులు గోపరాజు సాంబలక్ష్మి పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదుల శేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగళ్ల కరుణాకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు క్యాథరాజు ఎల్లక్క ప్రధాన కార్యదర్శి మహిళ అంజలి మండల అధ్యక్షురాలు మహిళ గన్నారపు మల్లికాంబ రమ ప్రమీల మొగిలి శ్రీనివాస్ సర్వేశం చంద్రమౌళి రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య. లు పాల్గొన్నారు.

# మండలంలో మొదలైన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ

జన్నారం, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : మండలంలో ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సర్వే ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఓటర్ లిస్టులలో త ప్పులు సరిచేసి ఎటువంటి తప్పులు లేని ఓటర్ జాబితాను ప్రభుత్వానికి అందించాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వ ఎన్నికల సంఘం గురువారం రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఇంటింటి సర్వే జన్నారం మండలంలో మొదలయ్యింది. సం దర్భంగా సంబందిత అధికారులు, సిబ్బంది ఇం టింటికి వెళ్లి పూర్తి వివరాలు నమోదు చేస్తున్నారు. అర్హులైనవారు ఒక్క ఓటరు కూడా ఓటుహక్కు కో ల్పోవద్దని అదే విధంగా అనర్హులు ఓటు వేయవ ద్దని సూచిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమకు ఓటుహక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలువుతున్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో భూమి పూజ



ముధోల్:25జూన్:విజన్ ఆంధ్ర : నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో బాలికల వసతి గృహానికి గురువారం భూమి పూజను చేశారు. ముందుగా వేద పండితులు శివ చరణ్ ఆధ్వర్యంలో స్థలదాత సి బి ఆర్ ప్రసాద్ చేతుల మీదుగా భూమి పూజ ను చేపట్టారు. ఈ సందర్భంగా సిబిఆర్ స్పోర్ట్స్ అకాడమీ అండ్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు, విశ్రాంత సైనికులు చలసాని బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికల వసతి గృహానికి వచ్చే విద్య సంవత్సరం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్టులో కొంతమంది విద్యార్థిని ఎంపిక చేసే ఐఏఎస్, ఐపీఎస్ తోపాటు మరిన్ని ఉన్నత ఉద్యోగుల కోసం అగ్నిపత్ లో చేరేందుకు బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహాల్లో ఉచిత భోజనంతో పాటు శిక్షణ ఇప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ్ రావుల సూర్య నారాయణ, ప్రాంత పూర్వ విద్యార్థి పరిషత్ సహా సంయోజక్ సి.రాజారెడ్డి,విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల ప్రధానా చార్యులు సారథి రాజు, పాఠశాల సమితి ప్రబంధకారిణి సభ్యులు,,ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు



# సిద్దిపేట జిల్లా బిజెపి గిరిజన మొర్చా అధ్యక్షునిగా నూనావతు మోహన్ నాయక్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 25 : బీజేపీ సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా అక్కన్నపేట ప్రాంతానికి చెందిన నునావత్ మోహన్ నాయక్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశాల మేరకు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సూచన మేరకు జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశానుసారం రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నునావత్ రవికుమార్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా ఎన్నికయారు. ఈ నియామకం పట్ల అక్కన్నపేట మండల బీజేపీ శాఖ మరియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మోహన్ నాయక్ గమాట్లాడుతు తనకు ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, అలాగే ఈ నియామకానికి సహకరించిన కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కి,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డికి మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డికి మరియు ఇతర ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో గిరిజన మోర్చాతో పాటు బీజేపీ బలోపేతానికి మరియు విస్తరణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులుచెరుకు సంపత్ మడక రవి కుమార్,అర్జున్ నాయక్, మాలోత్ రాజ్ కుమార్ చందపోయిన కుమార్, వేముల ప్రసాద్ రైనా నాయక్ లు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్డు పనులతో ప్రజల అవస్థలు: ఎంసీపీఐయూ



బెల్లంపల్లి జూన్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో గతంలో చేపట్టిన రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంసీపీఐయూ పార్టీ డిమాండ్ చేసింది. కాంటా నుంచి ఏరియా ఆసుపత్రి వరకు కొనసాగుతున్న పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు,ప్రజలు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొందన్నారు. ప్రమాదాలు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని తెలిపారు. సమావేశంలో ఆరేపల్లి రమేష్, ఆరేపల్లి సతీష్, చింటూ, ఆకాష్, వంశీ పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

బూర్గపాడు మండలం ప్రతినిధి జూన్ 25 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లగొమ్మూరు గ్రామంలో రాగా గోవింద్- కామేశ్వరి దంపతుల కుమారుడు కార్తీక్ మరియు దివ్యల వివాహ వేడుకలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కార్మికులకు క్వార్టర్ల కౌన్సిలింగ్

### - 27 క్వార్టర్ల కేటాయింపు

మందమర్రి, జూన్ 25 (విజన్ ఆంధ్ర) : ఎన్.సి.డబ్ల్యూ.ఏ కార్మికలకు గురువారం క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు సింగరేణి అధికారులు. స్థానిక మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్ హాల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 109 క్వార్టర్లకు గాను 175 మంది కార్మికులు దరఖాస్తు చేసుకోగా సీనియారిటీ ప్రాతిపదికన అర్హులైన 27 మందికి క్వార్టర్లను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం లలిత్ ప్రసాద్,డివైపిఎం విజయ్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్,పర్సనల్ డిపార్ట్మెంట్ ఓఎస్ రాజలింగు,వీణా పాల్గొన్నారు.

## అమరుల స్థలం కాపాడడానికి హుస్నాబాద్ అమరుల స్థూపం స్థల సాధన కమిటీ ఏర్పాటు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ అమరుల స్థూపం కబ్జాకాబడిన స్థలముపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ అమరుల స్థూపం స్థల సాధన కమిటీ ఏర్పాటు చేశామని అమరుల స్థూపం కాపాడాలని దీనిపై పూర్తిస్థాయిలో ఆదివారం రోజున అందరి సమక్షములో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జెఏసి నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి మేకల వీరన్న యాదవ్, దృగల సారయ్య, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, నాయకులు గడిపే మల్లేష్, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, జంగపల్లి ఐలయ్య పాటు అన్ని పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల, యువజన సంఘాల, మహిళా సంఘాల, ప్రజాసంఘాల, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, కార్మికులు,కర్షకులు, ప్రజాస్వామికవాదులు, విప్లవభిమానులు, కళాకారులు,కవులు, రచయితలు పాల్గొన్నారు.

## లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పులి వేణు కార్యదర్శిగా బొంతల రాజు

భూపాలపల్లి జిల్లా జూన్ 25(విజన్ ఆంధ్ర )జిల్లా కేంద్రంలోని ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది 320 ఓట్లు ఉండగా 302 ఓట్లు పోలయ్యాయి అధ్యక్షుడు బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలబడ్డారు కానీ ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో అధ్యక్షులుగా పులి వేణుగోపాల్ గౌడ్ గెలుపొందారు ఉపాధ్యక్షులుగా – కౌటం సురేందర్. ప్రధాన కార్యదర్శి– బొంతల రాజుసహాయ కార్యదర్శిగా– మేకల శ్రావణ్ కుమార్, కోశాధికారిగా– చిత్తారి రాకేష్ పటేల్ గెలుపొందారు అనంతరం బాణా చంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఓట్లు వేసి గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం రానున్న రోజుల్లో లారీ ఓనర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం పని చేస్తాం అని వారు అన్నారు.



### ప్రత్యేక సమగ్ర సవరణకు

# అర్హులంతా భాగస్వాములు కావాలి

### ఎమ్మార్వో కృష్ణ



బెల్లంపల్లి, జూన్ 25 విజన్ ఆంధ్ర : భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని ప్రతి అర్హుడైన ఓటరు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మార్వో కృష్ణ పేర్కొన్నారు. గురువారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు, ఈకార్యక్రమం జులై
24 వరకు కొనసాగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని,
ఓటర్లు తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఇతర సమాచారం సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసి తిరిగి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు.
ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. వాటి పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు.

అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక సమగ్ర సవరణలో భాగస్వాములై తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని ఎమ్మార్వో కృష్ణ పిలుపునిచ్చారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్‌వోలను లేదా ఎన్నికల శాఖ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు బిఎల్ఓ, నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో రామన్నగూడలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### - ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం: కె.ఎస్. రత్నం

చేవెళ్ల,జూన్ 25 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు రామన్నగూడలో ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ... ప్రజల దైనందిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ మౌలిక వసతుల విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. రహదారుల అభివృద్ధితో రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రజలు సూచిస్తున్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ, మౌలిక వసతుల పథకాల ద్వారా నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. ఆ నిధులను సద్వినియోగం చేసుకొని ప్రాంత అభివృద్ధికి మరింత వేగం తీసుకువస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో
కౌన్సిలర్లు పెద్దోళ్ల దయాకర్, అత్తెల్లి మనిషా, మీనాక్షిసత్యనారాణ, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్, సామ మాణిక్యరెడ్డి, ఆంజనేయులు గౌడ్, సామ విట్టల్ రెడ్డి, దేవుని శర్వలింగం, నాయకులు పత్తి సత్యనారాయణ, సామ కృష్ణారెడ్డి, జయసింహారెడ్డి, వడ్డే గణేష్, అభిషేకర్ రెడ్డి, గంగి యాదయ్య, ప్రభాకర్, మక్బూల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైటీపీఎస్ ప్రైవేటీకరణ టెండర్‌కు వ్యతిరేకంగా

# ఆరవ రోజు నిరసన కార్యక్రమం

భూపాలపల్లి జిల్లా జూన్ 25 (విజన్ ఆంధ్ర )ఘనపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఆరవ రోజు నిరసన చేపట్టిన ఉద్యోగులు. వైటీపీస్ సీ ఎచ్ పీ డ ఏ ఎచ్ పీ విభాగాల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేపట్టిన టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీ లో టీజీపేజాక్ ఆధ్వర్యంలోఆరవ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.కోట్ల వ్యయంతో వై టీపీస్ సీ ఎచ్ పీ డ ఏ ఎచ్ పీ విభాగాల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేపట్టిన టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీ లో టీజీజాక్ ఆధ్వర్యంలో ఆరవ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో టీజీపీఏ , టీఎస్ ఈఏఈఏ 1104 యూనియన్, 327 యూనియన్, 1535 యూనియన్, స్సీ డస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఓసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, స్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, కెమిస్ట్ అసోసియేషన్, డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
నాయకులు మాట్లాడుతూ వై టీపీస్ సీ ఎచ్ పీ డ ఏ ఎచ్ పీ విభాగాల ప్రైవేటీకరణ వల్ల సంస్థ ప్రయోజనాలు, ఉద్యోగుల భవిష్యత్తు మరియు



ప్రజా రంగ విద్యుత్ సంస్థల బలోపేతానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
టెండర్‌ను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
వైటీపీస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీజీజెంకో , ట్రాన్సకో మరియు రాష్ట్రంలోని అన్ని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కామ్స్ ) కార్యాలయాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.